# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





వేసవిలో తాగునీటి ఇబ్బందులు రానివ్వం:ఎమ్మెల్యే దగ్గుపాటి


కాకినాడ | సంపుటి:01 | సంచిక:37 | గురువారం | ఫిబ్రవరి 13, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada,Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana





## ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి.. జీవనశైలి మార్చుకోవాలి

# ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

2

-ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేక కార్యక్రమాలు...ప్రజలకు డిజిటల్ హెల్త్ కార్డులు

-తక్కువ ఖర్చుతో పేదలకు నాణ్యమైన వైద్యం కోసం రూ.1618 కోట్లతో ఎయిమ్స్ నిర్మాణం

-మంగళగిరి ఎయిమ్స్‌కు గత ప్రభుత్వం నీళ్లివ్వకుండా వేధింపులు...అధికారంలోకి రాగానే సమస్యను చక్కదిద్దాం

-వైద్య రంగంలో కిమ్స్‌ది ప్రత్యేక స్థానం...అత్యాధునిక వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చింది

-గుంటూరులో కిమ్స్ శిఖర ఆస్పత్రి ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు నాయుడు



# చిన్నపత్రికలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మరింత ప్రచారం కల్పించాలి

-యూనియన్ అన్నీ ఏకతాటిపైకి రావాలి

- సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

-ఏపీఎస్ఎస్ డైరీని ఆవిష్కరించిన మంత్రి కొలుసు పార్థసారథి

-త్వరలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని పాత్రికేయులకు మంత్రి హామీ...!

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

రాష్ట్రంలోని చిన్నపత్రికలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మరింత ప్రచారం కల్పించడంతో పాటు లబ్ధిదారులకు వాటి సమాచారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. బుధవారం సాయంత్రం వెలగపూడిలోని సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం 2025 డైరీని మంత్రి పార్థసారథి ఆవిష్కరించారు.

మిగతా 2లో

## అన్నీ ఫ్రీగా ఇస్తే ప్రజలు పని చేసేందుకు ఇష్టపడటం లేదు :సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ:ఉచితాల పేరుతో ఎన్నికల హామీలు ఇవ్వడంపై సుప్రీం కోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉచితాలు ఇవ్వడం ద్వారా ప్రజలను పరాన్నజీవులుగా మారుస్తున్నారని ఆక్షేపించింది. పట్టణ ప్రాంతాల్లోని నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణలో జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది.ఎన్నికలకు ముందు ఉచిత హామీలను ప్రకటించడాన్ని అత్యున్నత ధర్మాసనం తప్పుపట్టింది. ఉచిత రేషన్, ఉచితంగా నగదు ఇస్తున్నందున ప్రజలు పని చేయడానికి ఇష్టపడడం లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఉచితాలతో ఏ పనీ చేయకుండానే భోజనం, డబ్బు సంపాదిస్తున్నారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పేదల పట్ల శ్రద్ధ చూపడాన్ని సమర్థిస్తున్నప్పటికీ ఈ పథకాల ద్వారా లబ్ధిదారులను సమాజంలో ప్రధాన స్రవంతిలో కలపకుండా పరాన్నజీవులుగా మారుస్తున్నామని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది.

మిగతా 2లో

## బాబు వంచన, మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: జగన్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రభుత్వం మీద వ్యతిరేకత రోజురోజుకీ పెరుగుతోందని వైఎస్ఆర్ సిపి పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉమ్మడి గుంటూరు జిల్లాలో తాడేపల్లి సీనియర్ నేతలతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ ప్రసంగించారు. సిఎం చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజల్లో మరింత ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామిల్లో ఏవీ నెరవేర్చడం లేదని దుయ్యబట్టారు. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత రోజు రోజుకీ తీవ్రమవుతోందని జగన్ తెలియజేశారు. సూపర్ సిక్స్ హామీల అమలుపై చంద్రబాబు చేతులెత్తేశారని విమర్శలు గుప్పించారు. అందుకే ఏవేవో సాకులు చెబుతూ...అవి ప్రజలు నమ్మేలా ప్రచారం చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. చంద్రబాబు వంచన, దారుణ మోసాలను.. మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అందుకోసం రోజూ ప్రజల్లో ఉండాలని, ప్రజలతో మరింత మమేకం కావాలని జగన్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంఎల్ఎలు, ఎంపిలు, జడ్పిటిసిలు, మున్సిపల్ ఛైర్ పర్సన్లు, వైసిపి నేతలు, తదితరలు పాల్గొన్నారు.

## అయోధ్య రామమందిరం ప్రధాన పూజారి కన్నుమూత



అయోధ్య: అయోధ్య రామాలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ (85) కన్నుమూశారు. బ్రెయిన్ స్ట్రోక్ రావడం వల్ల ఇటీవల ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు.గత కొంతకాలంగా ఆయనకు ఆరోగ్యం బాగా లేకపోవడం వల్ల ఫిబ్రవరి 3న లఖ్‌నవూలోని ఆస్పత్రిలో చేర్పించి నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. సత్యేంద్ర దాస్ మధుమేహం, బీపీతో బాధపడుతున్నట్లు వెల్లడించారు.

మిగతా 2లో



### ఈ ఏడాదే తల్లికి వందనం, అన్నదాత, ఉచిత బస్సు

## బడ్జెట్ కూర్పుపై పయ్యావుల, అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

- ఈ నెల 28న ప్రవేశపెట్టే బడ్జెట్ ప్రతిపాదనలు, సూపర్‌సిక్స్ పథకాల అమలుపై చర్చ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఈనెల 28వ తేదీన శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. 24వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బడ్జెట్‌పై ఆర్థిక శాఖలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో నిర్వహించిన సమీక్షలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది నుంచి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని ఇప్పటికే ప్రకటించినందున బడ్జెట్‌లో అందుకు తగ్గ కేటాయింపులపై కీలకంగా చర్చించినట్లు తెలుస్తోంది.

మిగతా 2లో

# కేరళలో అగస్త్య మహర్షి ఆలయాన్ని సందర్శించిన పవన్ కళ్యాణ్





దక్షిణ భారతదేశ ఆలయాల యాత్రకు శ్రీకారం చుట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

మొదటిగా కేరళలోని చొట్టనిక్కరలో ఉన్న శ్రీ అగస్త్య మహర్షి ఆలయం సందర్శన

అగస్త్య ఆశ్రమంలో ఆయుర్వేద చికిత్స గురించి అడిగి తెలుసుకున్న పవన్ కళ్యాణ్

## భక్తుల మనోభావాలు కాపాడాలి అన్నదే నా ఆవేదన

-తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంలో దోషులను అరెస్ట్ చేయడం సంతోషం

-భవిష్యత్తులో కూడా ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత ఉంది

-దక్షిణ భారతదేశ ఆలయాల సందర్శన పూర్తిగా వ్యక్తిగత అంశం

2

ప్రజాభూమి

## ఎపిలో పెట్టుబడులకు అవకాశాలు ఎక్కువ: నారా లోకేష్



ప్రజాభూమి|ప్రతినిధి,అమరావతి:-

ఎపిలో పెట్టుబడులకు సిఫి చైర్మన్ సుముఖత వ్యక్తం చేశారని మంత్రి లోకేష్ తెలిపారు. సిఫి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజుతో లోకేష్ సమావేశమ య్యారు. ఈ సందర్భంగా మీడియాతో లోకేష్ మాట్లాడారు. విశాఖలో మెగా డేటా సెంటర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుపై సమావేశం జరిపామన్నారు. ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మంత్రి లోకేష్ వివరించారు. దీంతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సేవలపై సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజుకు వివరణ ఇచ్చామన్నారు. నూతన ఐటి పాలసీల తీసుకొస్తామని లోకేష్ స్పష్టం చేశారు.

# ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

ప్రజాభూమిప్రతినిధి,గుంటూరు :

రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని, హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజ నిర్మాణమే నినాదంతో స్వర్ణాంధ్ర సాధన దిశగా అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల నిర్వాకంతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనకబడిందని, ముఖ్యంగా వైద్యరంగం కుదేలైందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు పేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందించే దిశగా కసరత్తు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. గుంటూరులో కిమ్స్ శిఖర ఆస్పత్రి ప్రారంభోత్సవానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...మంగళగిరి ఎయిమ్స్‌కు చుక్క నీరివ్వలేని వారు మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వర్ణాంధ్ర విజన్ 2047తో 15% వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకుని ముందుకెళ్తున్నామన్నారు.

### వైద్యరంగంలో కిమ్స్ ది ప్రత్యేక స్థానం

'2000 సంవత్సరంలో నెల్లూరులో నేను కిమ్స్ ను ప్రారంభించాను. కిమ్స్ వ్యవస్థాపకులు బొల్లినేని భాస్కరరావు ఎదిగిన తీరు స్ఫూర్తి దాయకం. 25 ఏళ్లలో 5 వేల పడకలకు ఆసుపత్రులను విస్తరించారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళలో కిమ్స్ సేవలు అందుతున్నాయి. నెల్లూరు, రాజమండ్రి, విశాఖ, శ్రీకాకుళం, ఒంగోలు, అనంతపురం, కర్నూలులో కిమ్స్ ఏర్పాటు చేశారు. అలాగే రూ.25 వేల కోట్ల మార్కెట్ షేరు సాధించారు. చెప్పిన మాటలు చేసి చూపిస్తేనే విశ్వసనీయత వస్తుందనడానికి కిమ్స్ భాస్కర రావు ఉదాహరణ. నేడు హెల్త్ కేర్‌లో దేశంలోనే కిమ్స్ మంచి చైన్‌గా తయారైంది. క్రమశిక్షణతో బొల్లినేని ఎదిగిన తీరు స్ఫూర్తిదాయకం. ఆస్పత్రిలో ప్రతి ఒక్కరికీ షేర్ ఇచ్చారు. 10 వేలమంది కిమ్స్‌లో పెట్టుబడులు పెట్టారు. సంస్థ బాగుండాలంటే అందులో పనిచేసే వ్యక్తుల భాగస్వామ్యం కూడా అవసరమే. తనతో పనిచేసే సిబ్బందిని కలుపుకుని ముందుకెళ్లబట్టే కిమ్స్ ప్రతిష్టాత్మకంగా మారింది. అధునాత సాంకేతికతతో కార్డియాక్, ఆంకాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, అవయవ మార్పిడి సహా 25 సూపర్ స్పెషాలిటీ సేవలు అందిస్తున్నారు. మోకాలి మార్పిడి కోసం రోబోటిక్ సిస్టమ్ అందుబాటులోకి తెచ్చారు. అదనపు రేడియేషన్ ప్రమాదం లేకుండా మెడికల్ టెక్నాలజీ తెచ్చారు' అని సీఎం అన్నారు.

### ఆరోగ్యంపై అవగాహన పెరగాలి

'ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై అవగాహన పెరగాలి. జీవనశైలి మార్చుకోగలిగితే డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. 1985లో గుండె ఆపరేషన్ కోసం మా మామ ఎన్టీఆర్ అమెరికా వెళ్లారు. మా అత్త బసవతారకం క్యాన్సర్‌తో చనిపోయారు. క్యాన్సర్ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో బసవతారకం పేరుతో క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు చేశారు. నందమూరి బాలకృష్ణ బసవతారకం ఆస్పత్రిని సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. రాబోయే రోజుల్లో డేటా కూడా చాలా ముఖ్యంగా మారుతోంది. మన దగ్గర ఎన్ని కోట్లు ఉన్నాయన్నకాదు ఎంత డేటా ఉందనేది ముఖ్యం. దేశంలో ఎవరి దగ్గర లేని డేటా కిమ్స్ దగ్గర ఉంది. రాబోయే రోజుల్లో డేటానే ప్రపంచాన్ని ఏలబోతోంది. భవిష్యత్‌లో వైద్య రంగంలో డేటా కింగ్‌గా కిమ్స్ భాస్కరరావు మారబోతున్నారు. భారతీయులు అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టించబోతున్నారు.. ఆయుష్మాన్ భారత్‌లో మేము భాగస్వాములమయ్యాము. రోగులకు డిజిటల్ హెల్త్ కార్డులిచ్చి మెరుగైన సేవలు అందిస్తాము. రాష్ట్రంలో 90 శాతం వ్యాధులు ఎలాంటివి వస్తున్నాయి, వాటిని నివారణకు ఏం చేయాలనే దానిపై దృష్టి పెడుతున్నాం. ఈ క్రమంలోనే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాము. ఇందులో ఏపీని నెంబర్ వన్ చేస్తాం. ప్రధాని పిలుపుతో ఏపీని గ్రీన్ ఎనర్జీకి కేంద్రంగా మార్చబోతున్నాము. ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తున్నాం. పట్టణాలు పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాము.

### సుస్థిర పాలనతోనే అభివృద్ధి

'ప్రతి ఒక్క కుటుంబంలో ఐటీ వ్యక్తి ఉండాలని 1995లోనే చెప్పాను. నా పిలుపును ఎందరో స్ఫూర్తిగా తీసుకున్నారు. నేడు ప్రపంచంలోనే ఎక్కువ ఆదాయం సంపాదించే వారిలో మన భారతీయులు ముందుతున్నారు. వీరిలో ఏపీ పౌరులకే ఎక్కువ ఆదాయం వస్తోంది. నాడు నేను ఐటీ...నేడు ఏఐని ప్రమోట్ చేస్తున్నాను. ప్రతి ఒక్కరూ ఏఐ ఉపయోగించుకోవాలి. ప్రపంచాన్ని ఏఐనే శాసించబోతోంది. సమర్థవంతమైన నాయకుడు, సుస్థిర పాలన ఉన్న చోటే సంక్షేమం, అభివృద్ధి జరుగుతాయి. అది మన ప్రధాని నరేంద్రమోదీ చేతల్లో చూపించారు. 2004లోనూ టీడీపీ అధికారంలోకి వచ్చి ఉండుంటే ఏపీ అగ్రభాగాన ఉండేది. 2019లో గెలిచినా ఇంతటి విధ్వంసం జరిగేది కాదు.

విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి కేంద్రం ఎయిమ్స్ కేటాయించింది. రూ.300 కోట్ల విలువ చేసే 183 ఎకరాల భూమిని ఎయిమ్స్‌కి కేటాయిం చాను. దేశంలో ఎక్కడా వాతావరణం మంగళగిరి ఎయి మ్స్‌కి ఉంది. కేంద్రం రూ.1618 కోట్ల వ్యయంతో 960 బెడ్ల తో ఆస్పత్రిని నిర్మించింది. ఆస్పత్రిలో నీళ్లు లేక 600 టిప్పర్స్ తో నీళ్లు తెప్పిస్తున్నామని ఎయిమ్స్ డైరెక్టర్ నాకు చెప్పారు. పక్కనే కృష్ణా నది ఉన్నా ఎయిమ్స్‌కి నీరు ఇవ్వలేదంటే గత పాలకులను ఏమనాలి? అది ప్రభుత్వమా? ప్రాధాన్యతలు తెలియని వ్యక్తులు పాలన చేస్తే ఎలా ఉంటుందో చూశాం.

### పీ4 విధానంతో పేదరిక నిర్మూలన

ఉగాది రోజున పీ4 ప్రారంభిస్తున్నాము. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. సంపద పెరిగింది. ఆర్థిక సంస్కరణలపై ఎక్కువగా మట్లాడి ప్రమోట్ చేశా. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది...అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్టనర్ షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలకు అడుగులు వేస్తాం. సంపద సృష్టించి పేదలకు అందిస్తాము. పెన్షన్ ఇచ్చినా, అన్నా క్యాంటీన్‌లో భోజనం పెట్టినా పేదల కోసమే. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందిస్తున్నాం.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

# బడ్జెట్ కూర్పుపై పయ్యావుల, అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటిపేజీ తరువాయి

తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు వంటి పథకాలను ఈ ఏడాది నుంచి అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అటు పథకాలు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ బడ్జెట్ కేటాయింపులు చేయడం సర్కారుకు సవాల్‌గా మారింది. సవాళ్లను అధిగమించాల్సిన అంశాలపై అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ విధ్వంస విధానాలతో ఆర్థిక ఆరోగ్యసూచిలో రాష్ట్రం అట్టడుగున ఉందనే అంశమూ ప్రస్థావనకు వచ్చినట్లు సమాచారం. జగన్ ప్రభుత్వం గత ఐదేళ్లలో భవిష్యత్ ఆదాయాలను కూడా వాడేయడం వల్లే ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయనే అభిప్రాయానికి సీఎం వచ్చారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఉచిత ఇసుక వంటి పాలసీతో ప్రభుత్వం ఆదాయం వదులుకున్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే పింఛన్ల పెంచడంతోపాటు నెలకు రూ.2,720 కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తోందనే విషయం ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. పోలవరం, అమరావతి వంటి ప్రాజెక్టులకు కేంద్ర సాయంతో కొంత ఊరట లభించిందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# చిన్నపత్రికలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మరింత ప్రచారం కల్పించాలి

మొదటిపేజీ తరువాయి

అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం పనితీరుపై ఎప్పుడూ విమర్శలే కాకుండా.... సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయిలో ప్రత్యేక కథనాలు రాయడం వల్ల లబ్ధిదారుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని మంత్రి పార్థసారథి అభిప్రాయపడ్డారు. చిన్నపత్రికలు ప్రధానంగా మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలలో ప్రాచుర్యంలో ఉన్నందున ఆయా జిల్లా ప్రజలకు మరింత చేరువ కావడానికి కృషి చేయాలన్నారు. నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికలు పోషిస్తున్న పాత్ర ఎంతో అభినందనీయమని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో కొంతమంది స్వప్రయోజనాలకోసం ప్రాకుల్లాడుతూ.. తమకు ఇష్టంవచ్చినట్లు వార్తా కథనాలు ప్రచురిస్తూ.. ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాల్లో ముందున్నారని, అలాంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని చురకలు అంటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా రాష్ట్రంలోని ప్రతికల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను అమలు చేయాలన్నా కృత నిశ్చయంతో ఉన్నారని.. అందుకు సంబంధించిన శుభవార్త మీరంతా త్వరలో వింటారని మంత్రి అన్నారు. గడచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో వార్తాపత్రికలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న విషయాన్ని మంత్రి కొలుసు పార్థసారథి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

పత్రికలంటే సీఎం చంద్రబాబుకు ఎంతో గౌరవమని, పాత్రికేయులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ఆయన ఉన్నారని అన్నారు. ప్రభుత్వంపై ఏదైనా వ్యతిరేకమైన కథనం ప్రచురించినట్లయితే.. దానిపై పూర్తిస్థాయిలో విచారణ చేయించే తత్వం ముఖ్యమంత్రిదని.. గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వంపై విమర్శలు చేస్తే.. వారిని జైలుకు పంపిన దాఖలాలు ఉన్నాయని మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో రకరకాల పేర్లతో లెక్కకు మించి ఎన్నో జర్నలిస్టుల యూనియన్లు ఉన్నాయని.. యూనియన్‌లు అంతా కలిసికట్టుగా ఏకతాటిపైకి వస్తే.. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడానికి ఎంతో సులువుగా ఉంటుందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఇబ్బడి ముబ్బడిగా యూనియన్‌లు ఉంటంతో... పరిష్కారానికి ఆస్కారం ఉండటం లేదని... తద్వారా రాష్ట్రంలోని జర్నలిస్టు మిత్రుల సమస్యలు ఎక్కడవి అక్కడే నిలిచిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఒకే సమస్యపై వివిధ సంఘాల పేరుతో ప్రభుత్వానికి వినతి ప్రతాలు ఇవ్వడం మూలంగా సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని మంత్రి అన్నారు. ఈ నేపథ్యంలో మీడియా స్నేహితులంతా... ఏకతాటిపైకి రావడం ఎంతో అవసరమని, అలా చేయడం వల్ల సుధీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం మరింత వేగవంతం అవతుందని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం డైరీ - 2025 ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్‌యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు కూర్మా ప్రసాద్ బాబు, ముఖ్య సలహాదారుడు వి.వి.వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రామ్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేరళలో అగస్త్య మహర్షి ఆలయాన్ని సందర్శించిన పవన్ కల్యాణ్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

దక్షిణ భారతదేశ ఆలయాల పర్యటనకు శ్రీకారం చుట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం ఉదయం కేరళ రాష్ట్రంలోని కొచ్చి విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా చొట్టనిక్కరలోని శ్రీ అగస్త్య మహార్షి ఆలయానికి చేరుకున్నారు.పవన్ కళ్యాణ్ తో పాటు ఆయన తనయుడు అకిరా నందన్, టీటీడీ బోర్డు సభ్యుడు ఆనంద్ సాయి ఉన్నారు. అగస్త్య ఆలయం ట్రస్ట్ బోర్డు అధ్యక్షులు డాక్టర్ యోగిదాస్, ఇతర సభ్యులు పవన్ కళ్యాణ్ కి స్వాగతం పలికారు. కేరళ సంప్రదాయంతో ఆలయ పండితులు పవన్ కళ్యాణ్ కి పూర్ణకుంభ స్వాగతం పలికారు. తర్వాత ఆయనతో ఆలయ సంప్రదాయాలను అనుసరించి ప్రదక్షిణ చేశారు. అనంతరం అగస్త్య మహార్షి వారికి పవన్ కళ్యాణ్ సంప్రదాయబద్ధంగా మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న ఇతర మహా ఋషుల ఆలయాలను దర్శించుకున్నారు. ఆలయ ఆకృతిని, కట్టడాలను ఆసక్తిగా పరికించారు.

### ఆశ్రమ వివరాలను ఆసక్తిగా తెలుసుకున్న పవన్ కళ్యాణ్

ప్రత్యేక పూజలు అనంతరం అగస్త్య ఆశ్రమంలో ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించే మూలికలు, మొక్కల గురించి ఆశ్రమ వైద్యులు విష్ణు యోగి, మణి యోగి వివరించారు. అగస్త్య మహార్షి పురాణాల్లో, వేదాల్లో చెప్పినట్లుగా కీలకమైన మర్మ చికిత్సకు మూలికలు ఎలా ఉపయోగపడతాయి అన్నది కూడా అడిగి తెలుసుకున్నారు. కలరిపయట్టు యుద్ధకళ గొప్పదనం గురించి, ఆశ్రమం ఆవరణలోనే ఉన్న శివలింగం ప్రాసస్త్యాన్ని కూడా పవన్ కళ్యాణ్ తెలుసుకున్నారు. లింగ శక్తి, శ్రీ శక్తి గురించి వివరించే పటాలను, చిత్రాలను పరికించారు. శివలింగం చెంతనే ఉన్న అఖండ జ్యోతికి నమస్కరించారు. అనంతరం అగస్త్య ఆశ్రమంలోనే ఉన్న గోశాలకు వెళ్లారు. ఆయుర్వేద చికిత్సలో గోవుల గొప్పతనాన్ని కూడా ఆశ్రమ నిర్వాహకులు పవన్ కళ్యాణ్ కి వివరించారు.

### ఆయుర్వేద వైద్యం గురించి అడిగి తెలుసుకున్న పవన్ కళ్యాణ్

సుదీర్ఘంగా పవన్ కళ్యాణ్ ని బాధపెడుతున్న నడుము నొప్పి, స్పాండిలైటిస్ సమస్యకు ఆయుర్వేదంలో అవలంబించే చికిత్స విధానాలను పవన్ కళ్యాణ్ ఆశ్రమ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. శ్రీ అగస్త్య మహార్షి దర్శనం అనంతరం ఆశ్రమంలో ప్రత్యేకంగా అందించే చికిత్సాలయాన్ని సందర్శించారు. శ్రీ అగస్త్య ఆశ్రమానికి సుదూర ప్రాంతాల నుంచి వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్స నిమిత్తం ప్రతి రోజు 200 మందికి పైగా వస్తుంటారు. సుమారుగా 100 పడకల ప్రత్యేక వైద్యశాల వీరికి ఉంది. దీనికోసం 12 మంది వైద్యుల తోపాటు సిబ్బంది ఇక్కడ పని చేస్తుంటారు. వివిధ దీర్ఘకాలిక నొప్పులు అలాగే ఎముకలకు సంబంధించిన ఇబ్బందులు ఉన్నవారికి వీరు ప్రత్యేకంగా ఆయుర్వేదంతోపాటు మర్మ చికిత్సను చేస్తారు. ఆయుర్వేదం మనిషిపై ప్రభావం చూపడానికి కాస్త సమయం తీసుకుంటుందిగాని, కచ్చితంగా దీర్ఘకాలంలో ఆరోగ్యానికి మంచిదని వైద్యులు పవన్ కళ్యాణ్ కి చెప్పారు. దీంతోపాటు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయుర్వేదంలో ఉన్న చికిత్స పద్ధతులను వివరించారు. అగస్త్య మహార్షి వేదాల్లో వివరించిన చికిత్స పద్ధతులు, సంప్రదాయాల గురించి ఆశ్రమ వైద్యులు పవన్ కళ్యాణ్ కి వివరించారు.



# పలాస మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా అల్లుకోల

ప్రజాభూమి పలాస:

సర్పంచ్ ప్రతినిధి దువ్వాడ రవి నియమితులయ్యారు.తేదీ: 11.02.2025న కాశీబుగ్గ ప్రగతి భవన్ లో జరిగిన సమావేశంలో పలాస మండల వైసీపీ కార్యవర్గం, నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు ఈ సందర్భంగా పలాస మండల వైసీపీ అధ్యక్షులుగా రవి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, తనపై నమ్మకంతో మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పలాస మండలం వైసీపీ కార్యవర్గానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని రవి అన్నారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు పైల చిట్టిబాబు, జిల్లా సెక్రటరీ బత్తిన హెమేశ్వరరావు, పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయి కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, పలాస సర్పంచులు సంఘం అధ్యక్షులు కొర్ల సంతోష్, సీనియర్ నాయకులు బొడ్డు సుధాకర్, రాపాక చిన్నారావ్, సైన దేశయ్య, సర్పంచులు, ఎంపీటీసీ లు తదితరులు పాల్గొని నూతన అధ్యక్షులను అభినందించారు.

# భక్తుల మనోభావాలు కాపాడాలి అన్నదే నా ఆవేదన

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

'తిరుమల బాలాజీకి దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఉన్నారు. తిరుమలకు వచ్చే భక్తులు ఎంతో నమ్మకంగా, ఆధ్యాత్మిక చింతనతో వస్తుంటారు. అలా వచ్చే వారి మనోభావాలు గాయపడకూడదు అన్నదే నా ఆవేదన. తిరుమల లడ్డులో కల్తీ జరగడం నిజంగా దురదృష్టకరం. ఇలాంటి ఘటనలు మళ్లీ భవిష్యత్తులో జరగకూడదు అన్నదే నా బలమైన ఆకాంక్ష' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. దక్షిణ భారతదేశ ఆలయాల యాత్రకు శ్రీకారం చుట్టిన పవన్ కళ్యాణ్ కేరళలోని చొట్టనిక్కరలో ఉన్న శ్రీ అగస్త్య మహార్షి ఆలయం, అగస్త్య ఆశ్రమం సందర్శన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు కల్తీ వ్యవహారంపై ఏర్పాటు అయిన ప్రత్యేక దర్యాప్తు బృందం – ఈ వ్యవహారంలో పాత్ర ఉన్న వాళ్ళని అరెస్టు చేయడం కేసు దర్యాప్తులో భాగం.

సంతోషించదగిన విషయం. భవిష్యత్తులో కూడా తిరుమల తిరుపతి దేవస్థానం విషయంలో జాగ్రత్తలు పాటించాలి. శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదాల్లో కానీ, ఇతర వ్యవహారాల్లో తగు జాగ్రత్తలు పాటించాలి. ఇది నా వ్యక్తిగత పర్యటనదక్షిణాది రాష్ట్రాల ఆలయాల సందర్శన అనేది పూర్తిగా నా వ్యక్తిగత అంశం. రాజకీయాలకు సంబంధం లేదు. సుమారు నాలుగున్నర సంవత్సరాల క్రితం చెల్లించుకోవలసిన మొక్కుల నిమిత్తం... నా ఆరోగ్యం సైతం అంతగా సహకరించకున్నా రావాల్సి వచ్చింది. కేరళతో పాటు తమిళనాడులో ఉన్న ఆలయాలను దర్శించుకుంటున్నాను. ఎర్రచందనాన్ని అక్రమ రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. ఎర్రచందనం అమ్మకం విషయంలో దేశం మొత్తానికి నూతన విధానం తీసుకురావాలని కేంద్రాన్ని కోరాము" అని చెప్పారు.

# అన్నీ ఫ్రీగా ఇస్తే ప్రజలు పని చేసేందుకు ఇష్టపడటం లేదు

మొదటిపేజీ తరువాయి

అలాంటి వారికి పని కల్పించినపుడే దేశాభివృద్ధికి దోహదపడతారని వ్యాఖ్యానించింది.దేశంలో పని దొరికితే చేయడానికి ఇష్టపడకుండా ఉండేవారు చాలా తక్కువ అని పిటిషనర్ తరపు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వ్యాఖ్యానించారు.

దీనిని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా ఆక్షేపించింది. మీరు నాణేనికి ఒకవైపే చూస్తున్నారని జస్టిస్ గవాయ్ అసహనం వ్యక్తం చేశారు. తాను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినట్లు చెప్పిన ఆయన ఉచిత పథకాల కారణంగా మహారాష్ట్రలో పొలం పనులకు కూలీలు దొరకడం లేదని గుర్తుచేశారు.

ధర్మాసనం అహసనం వ్యక్తం చేసిన క్రమంలో పట్టణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కోసం కేంద్రం కృషి చేస్తోందని, పట్టణ ప్రాంత పేదలకు ఇళ్లు కట్టించేందుకు యత్నిస్తోందని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి కోర్టుకు తెలిపారు. ఇందుకు స్పం దించిన ధర్మాసనం పట్టణాల్లో పేదరిక నిర్మూలనకు ఎంత సమయం పడుతుందో కేంద్రం నుంచి తెలుసుకుని చెప్పాలని అటార్నీ జనరల్‌ను ఆదేశించింది. ఇళ్లు లేని పేదల వివరా లను తమకు సమర్పించాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది.

# అయోధ్య రామమందిరం ప్రధాన పూజారి కన్నుమూత

మొదటిపేజీ తరువాయి

బ్రెయిన్ స్ట్రోక్ రావడం వల్లే ఆయన పరిస్థితి విషమించిందని, వారం రోజులుగా మృత్యువుతో పోరాడుతూ బుధవారం ప్రాణాలు కోల్పోయారని వైద్యులు తెలిపారు.

1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదు కూల్చివేసిన సమయంలోనూ సత్యేంద్రదాస్ తాత్కాలిక రామమందిరానికి పూజారిగా ఉన్నారు. కూల్చివేతకు ముందు విగ్రహాలను సమీపంలోని ఫకీరే మందిరానికి తరలించి, రామజన్మభూమిలోని తాత్కాలిక ఆలయంలో ఉంచి పూజలు చేశారు.

20 ఏళ్ల వయసులో నిర్వాణి అఖాడాలో చేరి ఆధ్యాత్మిక దీక్ష తీసుకున్నారు. అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం, బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సమయంలో ముఖ్య పాత్ర పోషించారు. ప్రస్తుతం రామాలయ ప్రధాన పూజారిగా కొనసాగుతున్నారు.

రంజాన్ మాసానికి సంబంధించి ప్రభుత్వం మరో ఉత్తర్వు జారీ చేసింది. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు ప్రభుత్వ ఆఫీసుల నుంచి ఓ గంట ముందుగానే ఇంటికి వెళ్లేందుకు అనుమతి ఇస్తూ ఇవాళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే నెల 2 నుంచి 30వ తేదీ వరకూ రంజాన్ మాసం మొత్తం ఇలా అన్ని ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు గంట ముందు ఇళ్లకు వెళ్లేందుకు అవకాశం కల్పించింది. ఇందులో టీచర్లు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఇలా అందరికీ వెసులుబాటు ఇచ్చారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల విరమణ సందర్భంగా ఈ వెసులుబాటు ఇచ్చారు.

## వ్యర్థ నిర్వహణ కచ్చితంగా జరగాలి :కమిషనర్

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



సేకరించిన వ్యర్థాలను నిర్వహణ సక్రమంగా జరగాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కొత్తవంతన జంక్షన్, సాంబమూర్తి రోడ్, అజిత్ సింగ్ నగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిత్యం ఇంటి వద్దనే వ్యర్థాల సేకరణ ఖచ్చితంగా జరగాలని, సేకరించిన వ్యర్థాలను అజిత్ సింగ్ నగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లో వ్యర్ధ నిర్వహణ సక్రమంగా జరగాలని అధికారులను ఆదేశించారు. అక్కడున్న ఎంఆర్ఎఫ్ ప్లాంట్ పనితీరును పరిశీలించారు, వ్యర్ధ నిర్వాహణలో ఎటువంటి లోపం ఉండకూడదని సేకరించిన వ్యర్థాలను క్రమ తప్పకుండా గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లో సక్రమంగా వ్యర్థ నిర్వహణ జరగాలని, వ్యర్థాల నుండి ఎరువులు తయారు చేసే ప్రక్రియ, పూల వ్యర్థాల నుండి అగరబత్తులు చేసే ప్రక్రియ, కొబ్బరి బోండాల వ్యర్థాల నుండి కొబ్బరి పీచు దాని ఉత్పత్తులు తయారీ ప్రక్రియ నిత్యం జరుగుతూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానెటర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, ఇన్చార్జ్ వెహికల్ డిపో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏసు పాదం, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వయం సహాయక బృందాల ప్రొఫైలింగ్ ను 15 కల్లా పూర్తి చేయండి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



ఫిబ్రవరి 15 కల్లా స్వయం సహాయక బృందాల ప్రొఫైలింగ్ ను పూర్తిచేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం పెజ్జోనిపేట, పూర్ణానంద పేట, హార్ట్ పేట, పప్పుల మిల్ ప్రాంతంలో గల సచివాలయాలను సందర్శించి ఆర్.పి లు చేస్తున్న ఆన్లైన్ ఎస్. హెచ్. జి ప్రొఫైలింగ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వయం సహాయక బృందాల సభ్యుల వివరాలను ఆన్లైన్ చేసే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, ఫిబ్రవరి 15 కల్లా వారి పరిధిలో ఉన్న అన్ని బృందాల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. పెజ్జోనిపేట నివసిస్తున్న మురలీకృష్ణ నివాసంలో సూర్య ఘర్ లో భాగంగా ఇన్స్టాల్ చేసిన సోలార్ ప్యానల్స్ ను పరిశీలించారు. పెజ్జోనిపేట నివసిస్తున్న మురలీకృష్ణ నివాసంలో సూర్య ఘర్ లో భాగంగా ఇన్స్టాల్ చేసిన సోలార్ ప్యానల్స్ ను పరిశీలించారు. కిచెన్ లో పరిశుభ్రత, ఆహారంలో నాణ్యత, వసతుల్లో పరిపూర్ణత పరిశీలించారు. ఈ పర్యటనలో ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి ) పి. వెంకటనారాయణ, యు సి డి సిబ్బంది పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ లో విజయం సాధించిన హిందూపురం

### -అభినందించిన అసోసియేషన్ ప్రతినిధులు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

అనంతపురం ఆర్డీటి క్రీడా గ్రామంలో ఈ నెల 10వ తేదీన ముగిసిన "ఖేలో ఇండియా అస్మిత అండర్- 13 బాలికల ఫుట్ బాల్ పోటీలలో హిందూపురం బాలికల జట్టు విన్నర్ కప్ సాధించింది. ఈ మేరకు ఛాంపియన్ గా నిలిచిన జట్టును బుధవారం పట్టణంలోని ఎంజిఎం పాఠశాల ఆవరణంలో శ్రీ సత్యసాయి జిల్లా, హిందూపురం ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు జేవీ అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు ఎస్.శేఖర్, కార్యదర్శి బి.కే.మహమ్మద్ సలీం, కార్యవర్గ సభ్యులు ఆజాద్, కోచ్ విజయవాణి, పీడీలు లోకనాథ్, భాస్కర్, హరిలు జట్టు సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ పోటీలను ఆల్ ఇండియా ఫుట్ బాల్ ఫెడరేషన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఆర్డీటీ అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల నుండి ఎంపిక చేసిన ఆరు జట్ల నడుమ రెండు వారాల పాట్న రౌండ్ రాబిన్ పద్ధతిలో మొత్తం 30 మ్యాచ్ లలో నిర్వహించారన్నారు. అందులో ఫైనల్ లో హిందూపురం, కళ్యాణదుర్గం జట్లు తలప డగా హిందూపురం జట్టు 2-1 గోల్స్ తో గెలుపొంది మొత్తం 22 పాయింట్లతో విజయం సాధించారన్నారు. క్రీడాకారినులను అసో సియేషన్ సభ్యులు అభినందించారు.

## పాఠశాలలో శుద్ధజల ప్లాంట్ ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని సడ్లపల్లి ఎన్టీఆర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మనబడి- మన భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా బుధవారం నీటి శుద్ధ ప్లాంట్ ను హిందూపురం మండల విద్యాశాఖాధికారి గంగప్ప, వార్డు కౌన్సిలర్ సునీతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాలకు మంజూరైన నిధులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు. ప్రారంభించిన శుద్ధ జల ప్లాంట్ ను సైతం సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీదేవి, స్థానికులు లింగారెడ్డి, రామప్ప, బసప్ప, మణిప్రియ, గోపాల్, వెంకటనారాయణ పాల్గొన్నారు.

## సదరం స్కాంపై విచారణ....

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం క్యాంప్ సమయంలో వైద్యులు శ్రీకాంత్ రెడ్డి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి సదరం సర్టిఫికెట్లను అందించారన్న ఆరోపణలపై బుధవారం జాయింట్ కమిషనర్, రాష్ట్ర సదరం ఇంచార్జ్ డాక్టర్ నాగలక్ష్మి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగలక్ష్మి వైద్యులు శ్రీకాంత్ రెడ్డి తో పలు అంశాలపై విచారణ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సదరం క్యాంప్ సమయంలో డబ్బులు తీసుకొని సర్టిఫికెట్లను అందించారన్న ఫిర్యాదులపై వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు తనకు విచారణ అధికారిగా నియమించడం జరిగిందన్నారు. అందులో భాగంగా విచారణ చేపట్టామన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. ఈ విషయాలలో తనతో పాటు బయో మెడికల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సోమేశ్వరరావు పాల్గొన్నట్లు తెలిపారు.

## తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు సాధించాలి..

**- రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటించాలి**

**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

పంటల సాగు వ్యయాన్ని తగ్గించి, అధిక దిగుబడులతో పాటు మెరుగైన ఆదాయాలు పొందాలనే లక్ష్యంతో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. జగ్గయ్యపేట మండలంలో పర్యటించి, క్షేత్రస్థాయిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఇందులో భాగంగా అనుమంచిపల్లి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని.. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలు, ఉపయోగిస్తున్న ఎరువులు, వాటి లభ్యత తదితర వివరాలను రైతులను అడిగారు. రోజువారీ వ్యవసాయ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు అవసరాలేంటో తెలుసుకున్నారు. వ్యవసాయ యంత్ర పరికరాల అవసరాన్ని, కోతుల బెడద గురించి



రైతులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులు తాము సాగుచేస్తున్న పంటలకు సంబంధించి ఎప్పటికప్పుడు ఎదురయ్యే సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని, వాటి పరిష్కారానికి ప్రణాళికాయుత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించేలా రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరించాలని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అగ్రీ కనెక్ట్ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులను పొలానికి తీసుకెళ్లి ఇప్పటినుంచే పంటలు, నేలలు, భూసారం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.

పూర్తిస్థాయిలో పనిచేసేలా ఎస్డబ్ల్యూపీ కేంద్రాలు:
కలెక్టర్ లక్ష్మీశ జగ్గయ్యపేట మండలంలోని పోచంపల్లి గ్రామంలోని ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాన్ని (ఎస్డబ్ల్యూపీసీ) పరిశీలించారు. సేంద్రియ ఎరువు తయారీ ప్రక్రియను పరిశీలించారు. స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని కార్యకలాపాలు కొనసాగించాలని ఆదేశించారు.జిల్లాలో 286 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న 264 ఎస్డబ్ల్యూపీసీలను పూర్తిస్థాయిలో పనిచేసేలా చూస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కేంద్రాలు లేని 22 గ్రామ పంచాయతీల్లో వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఏవైనా మరమ్మతులు అవసరమైతే వెంటనే పూర్తిచేసి, నిర్వహణలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అన్ని కేంద్రాల్లోనూ వర్మీ సీడింగ్ జరిగేలా అధికారులకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు.కలెక్టర్ లక్ష్మీశ పోచంపల్లి గ్రామంలో డీఎంఎఫ్ నిధులతో చేపట్టిన 2.5 కి.మీ. బీటీ రోడ్డును పరిశీలించారు. రోడ్లకు సంబంధించిన కొలతలు, రికార్డులను పరిశీలించారు.పర్యటనలో కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, పంచాయతీరాజ్ ఎస్ఈ జెడ్ రమేష్, వ్యవసాయ శాఖ ఏడీ భవాణి, మండల వ్యవసాయ అధికారి వి.వరలక్ష్మి తదితరులున్నారు.

## హైదరాబాద్ నుంచి కాకినాడ,నర్సాపూర్ మధ్య ప్రయాణికులకు గుడ్ న్యూస్..!

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

హైదరాబాద్ నుంచి ఏపీలోని కాకినాడ, నర్సాపూర్ కు, అలాగే ఈ మార్గాల్లో వెళ్లే వారికి దక్షిణ మధ్య రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. వారాంతాల్లో పెరుగుతున్న ప్రయాణికుల రద్దని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. హైదరాబాద్ లోని చర్లపల్లి స్టేషన్ నుంచి కాకినాడ టౌన్ స్టేషన్ కూ, అలాగే చర్లపల్లి స్టేషన్ నుంచి నర్సాపూర్ స్టేషన్ కు మధ్య ఈ ప్రత్యేక రైళ్లను నడపబోతోంది. ఇవి ఏయే తేదీల్లో నడుస్తాయన్న సమాచారంతో పాటు ఇతర వివరాలను రైల్వే విడుదల చేసింది.ఈ నెల 14, 21 తేదీల్లో చర్లపల్లి స్టేషన్ నుంచి సాయంత్రం 7.20కి బయలుదేరనున్న ప్రత్యేక ఎక్స్ ప్రెస్ (07031) రైలు కాకినాడ టౌన్ స్టేషన్ కు తర్వాతి రోజు ఉదయం 4.30కు చేరుకోనుంది. అలాగే ఈ నెల 16, 23 తేదీల్లో కాకినాడ నుంచి సాయంత్రం 6.55కి బయలుదేరే ప్రత్యేక రైళ్లు (07032) మరుసటి రోజు ఉదయం 6.50కి చర్లపల్లి స్టేషన్ కు చేరుకోనున్నాయి. ఈ రైళ్లకు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లి గూడెం, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో హాల్ట్ ఇచ్చారు. వీటిలో సెకండ్, థర్డ్ ఏసీ స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ బోగీలు ఉంటాయి. అలాగే ఈ నెల 14, 21 తేదీల్లో చర్లపల్లిలో సాయంత్రం 7.15కు బయలుదేరే (07233) ప్రత్యేక రైళ్లు .. తర్వాతి రోజు ఉదయం 5.50కి నర్సాపూర్ చేరుకుంటాయి. అలాగే ఈ నెల 16, 23 తేదీల్లో నర్సాపూర్ నుంచి రాత్రి 8 గంటలకు బయలుదేరే ప్రత్యేక రైళ్లు (07234)తర్వాతి రోజు ఉదయం 8 గంటలకు చర్లపల్లి చేరుకోనున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లకు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, వీరవాసరం, పాలకొల్లు స్టేషన్లలో హాల్ట్ లు ఇచ్చారు. వీటిలో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ బోగీలు ఉంటాయి.

## జిల్లా లో రవాణా నిర్మాణ శ్రామిక రంగాల్లో పనిచేసే అసంఘటిత కార్మికులందరూ ఈ శ్రమ పోర్టల్లో నమోదు చేసేలా చర్యలు తీసుకోండి...

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సన్మోహన్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

జిల్లాలో రవాణా, నిర్మాణం తదితర శ్రామిక రంగాల్లో పనిచేసే అసంఘటిత కార్మికులందరూ 'ఈ-శ్రమ్' పోర్టల్ లో నమోదు పొందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ రిక్షా, ఆటో, ట్యాక్సీ, లారీ వాహన రవాణా, ఇటుక బట్టీలు, కార్పెంటరీ, మేసినరీ , భవన నిర్మాణం తదితర రంగాల కార్మిక సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఈ రంగాల్లోని అసంఘటిత కార్మికులకు 'ఈ-శ్రమ్' పోర్టల్ లో నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను జిల్లా కలెక్టర్ వారికి వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను 'ఈ-శ్రమ్' పోర్టల్ లో రిజిస్టర్ చేయండం ద్వారా సామాజిక భద్రతతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్మిక సంక్షేమ పథకాలు పొందేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ-శ్రమ్ పోర్టల్ నమోదైన ప్రతీ కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉచితంగా పొందవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సుమారు 6 లక్షల మంది కార్మికులు




అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్నారని, వీరందరూ ఈ-శ్రమ్ పోర్టల్ లో రిజిస్టర్ అయ్యేవిధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. అసంఘటిత రంగాలలో వివిధ వృత్తుల్లో పని చేస్తున్న కార్మికులతో అనుబంధం ఉన్న ఆయా శాఖల అధికారులు ఈ నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టి, రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ పథకంలో చేరేందుకు 16 నుండి 59 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలని, ఆదాయపు పన్ను చెల్లించనివారు, ఎంప్లాయిస్ ప్రొవిడెంట్ ఫండ్ మరియు ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్సు సదుపాయం లేనివారు అర్హులన్నారు. వ్యవసాయ అనుబంధ ఉపాధులు, చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, నర్సరీలు, ఉద్యానవనాలు పనివారు, పాడిపరిశ్రమ, ఉమ్మడి వ్యవసాయదారులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, భవన నిర్మాణ రంగంలోని తాపీ, తవ్వకం, రాళ్లు కొట్టేపని, సెంటరింగ్, రాడ్ బెండింగ్, ప్లంబింగ్, సానిటరీ, పెయింటర్, టైల్స్, ఎలక్ట్రీషియన్, వెల్డింగ్, ఇటుక సున్నం బటీలు, రిగ్గర్లు, కాంక్రీట్ మిక్సర్, బావులు తవ్వడం, పూడిక తీత, టైలారింగ్, ఆటోమొబైల్, రవాణా రంగంలోని డ్రైవర్లు, హెల్పర్లు, చేతివృత్తులు, కులవృత్తుల ఉపాధి హామీ, ఆశా వర్కర్లు, స్వయంసహాయక సంఘాలు, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం పనివారు, తదితర అసంఘటిత రంగంలో పనిచేసే ప్రతీ ఒక్కరూ అర్హులని జిల్లా కలెక్టర్ వివరించారు. 'ఈ-శ్రమ్' పోర్టల్ నమోదుకు అవసరమైన సమాచారంతో దగ్గరలో గ్రామ/ వార్డు సచివాలయాలు, కామన్ సర్వీస్ సెంటర్లలో ఉచితంగా నమోదు చేసుకోవచ్చని, లేదా తమ మొబైల్ ఫోన్ ద్వారా www.eshram.gov.in వెబ్సైటు లో వివరాలు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అసంఘటిత రంగంలో కార్మికులుగా పనిచేస్తున్న వారందరిని 'ఈ-శ్రమ్' పోర్టల్ నమోదు ప్రాముఖ్యతపై సంబంధిత శాఖల అధికారులు, ఆయా యూనియన్ నాయకులకు అవగాహన కలిగించి, మార్చి 31లోక నమోదు చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు.

సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ బులిరాణి, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశరావు, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ జె.సత్యవతిబీ గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, చేనేత శాఖ ఏడీ పెద్దిరాజు, జిల్లా ఎక్సైజ్ అధికారి ఎం కృష్ణ కుమారి, అసిస్టెంట్ టూరిజం అధికారి వి.త్రిమూర్తులుబీ రిక్షా, ఆటో, ట్యాక్సీ, బ్రిక్స్, లారీ, కార్పెంటర్లు, భవన నిర్మాణ కార్మిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 17 నుంచి ఏప్రిల్ ఒకటి వరకు జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



మార్చి 17 నుంచి ఏప్రిల్ 01 వరకు జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జిల్లాలో సజావుగా జరిగేలా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో రెగ్యులర్ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలతో పాటు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం పదోవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై డీఆర్వో జె.వెంకటరావు..రెవెన్యూ, పాఠశాల విద్య, ఓపెన్ స్కూల్ సొసైటీ, పోస్టల్, జిల్లా పరిషత్, పోలీస్, ట్రెజరీ, రవాణా, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్టీసీ, పంచాయతీ, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. పరీక్ష కేంద్రాలు, పరీక్ష పత్రాల స్టోరేజ్ పాయింట్లు, పోలీస్ బందోబస్తు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై ఈ సందర్భంగా ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి17 నుంచి ఏప్రిల్ 01వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 142 పరీక్ష కేంద్రాల్లో 28,963 మంది విద్యార్థులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ప్రశ్నాపత్రాలు స్టోరేజ్ నిమిత్తం 25 పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా మార్చి 17 నుంచి 28 వరకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించే పదోతరగతి (ఓపెన్ ఎస్ఎస్సీ) పరీక్షలు, మార్చి 03 నుంచి 15 వరకు ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని డీఆర్వో తెలిపారు. ఈ పరీక్షలు అన్ని జిల్లాలో సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమని చర్యలు చేపట్టాలన్నారు. రెగ్యులర్ పదో తరగతి పరీక్షలతో పాటు ఓపెన్ ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం పూట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓపెన్ ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి జిల్లాలో 8873 మంది విద్యార్థులకు 50 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసేమన్నారు. స్టోరేజ్ కేంద్రాల నుంచి పరీక్ష పత్రాలను సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేర్చడం దగ్గర నుంచి జవాబు పత్రాలను తిరిగి పోస్ట్ ఆఫీస్ కు పంపేవరకు ప్రతి విషయంలోనూ వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, పరీక్ష అనంతరం తిరిగి ఇళ్లకు చేరుకునేలా ఏపీఎస్ఆర్టీసీ సర్వీసులు నడపాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని వైద్య ఆరోగ్యం, పంచాయితీ శాఖల అధికారులను ఆదేశించారు. 144 సెక్షన్ అమలు, బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యల విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ జేఎన్.వీ.భాస్కర రావు, జిల్లా విద్యాశాఖాధికారి పీ.రమేష్, డిప్యూటీ జెడ్పీ సీఈవో రామ్మోహన్, డీటీసీ కె.శ్రీధర్బీ పోస్టల్ పీఆర్ఐపీ కె.ప్రసాద్ రావు, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వి.రాజశేఖర్, డీసీఈబీ సెక్రటరీ ఎం.వెంకటరావు, ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారి పి.సాయివెంకట రమణ, ఇతర అధికారులు తదితరులు హాజరయ్యారు.

# ప్రతి రైతుకు 14 అంకెల విశిష్ట సంఖ్య గుర్తింపు నమోదు.

## మండల వ్యవసాయ అధికారి డి.ముత్యాలరావు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.




మండలంలో ప్రతి రైతుకు 14 అంకెల విశిష్ట సంఖ్య గుర్తింపు నమోదు చేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి డి. ముత్యాలరావు తెలిపారు. మండలం లోని రెడ్డిగణపవరం, బుట్టాయ గూడెంలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాలలో మండల వ్యవసాయ అధికారి ముత్యాలరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో గల అన్ని గ్రామాలలో రైతులకు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునికరణ చేయుటకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు, రాయితీలు పొందాలంటే తప్పనిసరిగా ఈ 14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. దీనివలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలయిన పియమ్ కిసాన్, అన్నదాత సుఖీభవ, రాయితీలు, పెట్టుబడి సహాయం, ఎరువుల రాయితీలు, పచ్చిరొట్ట విత్తనాల రాయితీలు, పంటల బీమా, పంటలకు కనీస మద్దతు ధర, పంట రుణాలు, వివిధ రకాల వ్యవ సాయ, అనుబంధ రంగాల శాఖల సేవలకు ఈ సంఖ్య ఉపయోగపడుతుందని తెలిపారు. సొంత భూమి కలిగిన రైతులు వారి యొక్క పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ లేదా 1బి, ఆధార్ జిరాక్స్, ఆధార్ నంబర్కు లింకయిన ఫోన్ తీసుకుని, స్థానిక రైతు సేవా కేంద్ర సహాయకులను సంప్రదించాలని చెప్పారు. ప్రస్తుతం ఈ నమోదు కార్యక్రమం కేవలం సొంత భూమి కలిగిన రైతులకు మాత్రమే ఈ 14 అంకెల విశిష్ట సంఖ్యను నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# గిరిజన చట్టాలపై ప్రతిపక్షాల దుష్ప్రచారాలు నమ్మవద్దు

## జిల్లా బిజెపి ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు కాంచనమాల

ప్రజాభూమి, బుట్టాయగూడెం



గిరిజన చట్టాలపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని భారతీయ జనతా పార్టీ జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షురాలు వంకా కాంచనమాల తెలిపారు. స్థానిక పత్రికలకు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో గిరిజన చట్టం 1/70 మార్చే ఆలోచన ఎన్డీఏ ప్రభుత్వానికి లేదని కాంచనమాల స్పష్టం చేశారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజన చట్టాలకు, గిరిజనులకు భంగం కలిగే ఎలాంటి నిర్ణయాన్ని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకోదని అన్నారు. ఆదివాసి చట్టాలను పట్టేష్టంగా అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన చట్టాల అమలుపై గిరిజనులకు ఎలాంటి ఆందోళనలు అవసరం లేదని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ప్రభుత్వాలపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను ఆదివాసీలే తిప్పి కొట్టాలని అన్నారు.

# గిరిజన విద్యార్థులకు పదో తరగతి టెస్ట్ పేపర్లు పంపిణీ


ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ జిల్లాభారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యుటిఎఫ్ ప్రచురించిన 10వ తరగతి టెస్ట్ పేపర్లు కాకినాడ జిల్లాలో ఉన్నటువంటి సామర్లకోట, పాండవుల పాలెం, పెద్దమల్లపురం,తుని గిరిజన ఆశ్రమ పాఠశాలలో 162 మంది పదో తరగతి విద్యార్థులకు ఆగస్టు విద్యాసంస్థల చైర్మన్ డి నాగేశ్వరావు యుటిఎఫ్ సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి టి డబ్ల్యూ విజయశాంతి చేతుల మీదుగా విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఈ టెస్ట్ పేపర్లు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఎస్ఎఫ్ఐ విద్యార్థులు చదువుకు ఎంతో సహకారం అందిస్తున్నాయని సంఘాన్ని అభినందించారు. విద్యార్థులు ఈ అవకాశం ఉపయోగించుకుని పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి విద్యాసంస్థకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగా సూరిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు పి వరహాలు సంయుక్తంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న మేదస్సును వెలికి తీయడం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరంకు వచ్చేస్తుందని, పేద విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఉద్దేశంతో ఈ టెస్ట్ పేపర్ అందిస్తున్నామని గిరిజన ప్రాంత విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులతో తినతో సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాల అధి గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల హెచ్ఎంలు ఉపాధ్యాయులు హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

# ంఘనంగా ప్రముఖ పారిశ్రామికవేత్త సత్తి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




మహాదాత, ఆధ్యాత్మికవేత్త, ప్రముఖ పారిశ్రామికవేత్త,శ్రీ వేంకటేశ్వర రెస్ ఇండస్ట్రీస్, సప్తగిరి హ్యాచరీస్ అధినేత సత్తి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు ప్రముఖులు, అభిమానులు నడుమ అత్యంత వైభవంగా జరిగినవి ఈ కార్యక్రమానికి రెడ్డి సంక్షేమ సంఘం కాకినాడ కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చి సతీష్ యువసేన ఆధ్వర్యంలో సుమారు 200 మందిచే మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగానల్లమిల్లి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ సత్తి సుబ్బారెడ్డి ఒక వ్యాపారవేత్తగా తాను ఎదగడమే కాకుండా ఎంతోమందికి చేయూతనిస్తూ పైకి తీసుకువచ్చారు, అలాగే ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేసి అందరికీ మార్గదర్శకంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎంతో దూరం నుండి పనులు మానుకొని తనపై అభిమానంతో వచ్చినందుకు పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లమిల్లి బుచ్చిరెడ్డి, ఎన్.మాచారెడ్డి, కె.పి రెడ్డి, ఎన్.సత్తి రెడ్డి (కస్టమ్స్), కె. సూర్యనారాయణ రెడ్డి, డి సురేష్ కుమార్ రెడ్డి, ఎమ్.అబ్బాయి రెడ్డి, టి.ఆదిరెడ్డి, ఎస్ రాంబాబు రెడ్డి, ఓ. రాజ్ కుమార్ రెడ్డి, ఎన్ సత్య వెంకట గణేష్ రెడ్డి, ఎస్.బులి వెంకటరెడ్డి కె. వెంకటసుబ్బిరెడ్డి, ఎం గణేష్ రెడ్డి, ఎన్.త్రినాధ రెడ్డి, సిహెచ్ రవీంద్రారెడ్డి, జి.దుర్గాప్రసాద్ రెడ్డి, ఎన్.సత్తిరెడ్డి, కె.మునిరెడ్డి,ఎం చైతన్య కృష్ణారెడ్డి ఎన్ .గంగారెడ్డి, ఎస్.రాంబాబు రెడ్డి, ఎం.మునిరెడ్డి,కె. కృష్ణారెడ్డి నగర ప్రముఖులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎటియం లను సక్రమంగా నిర్వహించాలి

## ఎస్ బి ఐ సిజియంకు సిపిఎం విన్నపం.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ కలెక్టర్ కార్యాలయం నుంచి చీడిగ గ్రామం వరకూ ఉన్న మూడు ఎస్బిఐ ఎటియంలను సక్రమ నిర్వహణ చేయాలని ఎస్బిఐ జనరల్ మేనేజరుకు సీపీఎం బృందం కలిసి వినతి పత్రం అందజేసింది.గత పదిరోజులుగా ఈప్రాంతంలోని ఎటియంల నందు నగదు అందుబాటులో లేక ప్రజలు,ఉద్యోగులు, పెన్షనర్లు,వ్యాపారులు,తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. నిర్వహణ తీరు, రక్షణ,ఏసీల పనితీరు సరిగా లేకుండా ఉంటున్నాయని వివరించారు.సిజియం మాట్లాడుతూ నగదు కొరత వాస్తవమేనని ,క్యాష్ లోడింగ్ చేసే సంస్థతో కొన్ని సమస్యలు ఉన్నాయని,వాటిని సరిచేసి మరొక ఏజన్సీకి బాధ్యతలు అప్పగించే పని చేస్తున్నామని తెలిపారు.సమస్య పరిష్కారానికి కొంత సమయం పడుతుందని ,క్యాష్ లేని ఎటియంలను డోర్ లాక్ చేస్తామని చెప్పారు.

# ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి!

## గిరిజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన,ధర్నా

ప్రజాభూమి, బుట్టాయగూడెం

ఇటీవల విశాఖలో జరిగిన టూరిజం సదస్సులో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు 1/70 చట్టాన్ని సవరిస్తానని వ్యాఖ్యానించడాన్ని ఖండిస్తూ, ఆదివాసి సంక్షేమ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఏజెన్సీ గిరిజన సంఘం, రైతుకూలీ సంఘం (ఆంప్ర) ఆధ్వర్యంలో పోలవరంలో ప్రధాన రోడ్లగుండ ప్రదర్శన- ఏటిగట్టు సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుంజం రామారావు అధ్యక్షత వహించి, మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా గిరిజన సంక్షేమ చట్టాలను ఉద్దేశపూరితంగానే పాలకులు అమలు చేయట్లేదని విమర్శించారు. సామ్రాజ్య వాదులకు, స్వదేశీ- విదేశీ పెట్టుబడిదారులకు అడవులను, భూమి పొరల్లో దాగివున్న అపారమైన సంపదను అప్పగించడం కోసం పాలకులు అనేక కుట్రలు చేస్తున్నారని ఆ కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రైతు కూలీ సంఘం (ఆంప్ర) రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ బాషా మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన టిడిపి ప్రభుత్వం అడవులను, కొండలను, ఖనిజ సంపదలను కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు అప్పగించడం కోసం తీవ్రంగా ప్రయత్నించడంలో భాగంగానే అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు 1/ 70



చట్టాన్ని సవరిస్తానని వ్యాఖ్యానించడం అన్నారు. తాము అధికారంలోకి వస్తే జీవో నెంబర్ మూడును పునరు ద్ధరిస్తామని చెప్పిన టిడిపి ప్రభుత్వం ఇంతవరకు దాని ఊసే ఎత్తడం లేదన్నారు. ఆదివాసి సంక్షేమ చట్టాలను అమలు చేయకుండా గిరిజనేత రులకు ప్రొటెక్షన్ ఆర్డర్లు ఇవ్వడం దుర్మార్గమన్నారు. ఆదివాసులను అడవుల నుండి గెంటివేసే కుట్రలకు వ్యతిరేకంగా, ఆదివాసి సంక్షేమ చట్టాల ఎత్తివేతకు యత్నిస్తున్న పాలకుల విధానాలపై సంఘటిత ఉద్యమాలు నిర్మించడమే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆదివాసీల కర్తవ్యం అని పిలుపునిచ్చారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు 1/ 70 చట్టాన్ని సవరిస్తామని చెప్పడం ఆయన వ్యక్తిగత విషయం కాదన్నారు. నిన్న ఏజెన్సీ బంద్ జరిగిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్విట్టర్లో 1/ 70 చట్టాన్ని సవరించమని చెప్పడం కాదు, 24 నుండి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టమైన హామీని ఇవ్వాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలవరం నియోజకవర్గం గిరిజన అభ్యర్థిగా గెలిచిన చిర్రి బాలరాజు స్పీకర్ వ్యాఖ్యలపై స్పందించకపోవడం బాధాకరమన్నారు. 2000 కి ముందు కూడా టిడిపి ప్రభుత్వం 1/ 70 చట్టాన్ని సవరించాలని చేసిన ప్రయత్నాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆదివాసి ప్రజలు పోరాడిన ఫలితంగా ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నారని గుర్తు చేశారు. గిరిజన చట్టాలను అమలు కోసం ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా నాయకులు సవలం రాంబాబు మాట్లాడుతూ పోలవరం ఏజెన్సీలో అన్యాక్రాంతమైన తమ భూములను గిరిజనులు గత 30 సంవత్సరాలుగా సాగు చేస్తున్న వాటికి సాగు నమోదు చేయడం గాని హక్కులు కల్పించకపోవడం దారుణం అన్నారు. తక్షణమే గిరిజనుల సాగులో ఉన్న భూములకు సాగున నమోదు చేసి, హక్కులు కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొరగం భూచంద్రావు మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వం 1/ 70 చట్టాన్ని సవరించాలన్నప్పుడు పెద్ద ఎత్తున ఆందోళన సాగిందన్నారు. అదేవిధంగా సంక్షేమ చట్టాలు అమలుకై సమిష్టిగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు దాడి రాముడు,ఆదివాసీ గిరిజన సంఘం నాయకులుతామ బాలరాజు, మడివి చలపతిరావు, గోకూరి పాండవులు, కె పోసిరత్నం, మిడియం పండు దొర, గంగాదేవి, ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు కలుం చిన్న అబ్బులు, పట్టెం పరమేశు, కొమరం రామారావు, మడకం పోశమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కలసి కట్టుగా పని చేయాలి

## నియోజకవర్గ అబ్జర్వర్ పుచ్చా విజయకుమార్

ప్రజాభూమి, వేలేరుపాడు

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ అబ్జర్వర్ పుచ్చ విజయకుమార్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నాయ కులు ఉభయగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో,నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి పోల వరం నియోజక వర్గ పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, పుచ్చ విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ, ఉభయ గోదావరి పట్టభద్రుల అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ని అభ్యర్థిగా నియమించారని, 34 నియోజకవర్గాల్లో 3లక్షల 16 వేల ఓట్లు,440 బూతులు ఉన్నాయి. ముఖ్యంగా వేలేరుపాడు



మండలంలో 1 బూతు 198 ఓట్లు ఉన్నాయనీ. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో కూటమి అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖరం ని ప్రతి పాదించడం జరిగిందని, రాజశేఖరం ఒక సామాన్య కార్యకర్త ఆయన పనితీరుని బట్టి చంద్రబాబు ఒక సముచిత స్థానం కల్పించాలని ఆలోచనతో విద్యా వంతుడు కావడంతో ఎమ్మెల్సీగా ఆయన్ని నియమిం చడం జరిగింది. ఈ ఎన్నికల్లో పార్టీల సింబల్స్ ఉండవు పేరాబత్తుల రాజశేఖరం ఆయన ఫోటో సీరియల్ నెంబర్ 1, అని మాత్రమే ఉంటుందని, ఎన్నికలు డిగ్రీ పూర్తి చేసుకొని ఓటు హక్కు కలిగిన వారు మరియు ఉపాధ్యాయులు ఓటు వేసే అవకాశం ఉంటుందని వారన్నారు. అయితే ఉపాధ్యాయులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎంతగా హింసించా డనేది వారికి తెలుసని ఇప్పుడు విద్యాశాఖ మంత్రిగా లోకేష్ విద్య వ్యవస్థను బలోపేతం చేస్తూ ఉపాధ్యాయులకు సముచిత స్థానం కల్పించి రాబోయే రోజుల్లో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టులు భర్తీకి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ని గెలిపించుకోవాలని ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని వారు అన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు అమరవరపు అశోక్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గణేషుల ఆదినారాయణ, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఓలేటి అనిల్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన మాఘశుద్ధ పౌర్ణమి గిరిజనజాతర మహోత్సవాలు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.

మండలంలోని కామవరంలో మాఘ శుద్ధ పౌర్ణమి గిరిజన మహోత్సవాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. శ్రీ దుర్గమ్మ తల్లి శ్రీ గుబ్బల మంగమ్మ తల్లి శ్రీ నాగ దుర్గా దేవి తల్లి శ్రీ గద్దె రాజులు ఆలయ పీఠాధిపతి వర్సా పుల్లారావు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం జాతర మహోత్స వాలు ప్రారంభించారు. ఉదయం 6 గంటలకు అమ్మవార్లకు పసుపు కుంకు మార్చనలు నిర్వహిం చారు. అనంతరం ఎనిమిది గంటల నుండి వర్సా వారి ఇంటి ఇలవేల్పులయిన గద్దెరాజులు, గుబ్బల మంగమ్మ తల్లి, దుర్గమ్మ తల్లి, నాగ దుర్గా దేవి తల్లి అమ్మవార్లను రాజపట్నం పోసి, మేళ తాళాలు, కొమ్ము నృత్యాలు, డోలు సంబరాలతో అమ్మవార్లను గద్దె మీదకు తీసుకువెళ్లడంతో సంబరాలు ప్రారంభమ య్యాయి. సాయంత్రం ఐదు గంటల నుండి అడవిలోకి వెళ్లి వనం తీసుకువచ్చి రాజు గద్దెలకు సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహిం





చారు. ఆలయ పీఠాధిపతి వర్సా పుల్లారావు ఆదేశాల మేరకు కమిటీ సభ్యులు కుర్సా రాంబాబు, మొడియం రమేష్ తదితరులు మాట్లాడుతూ మాఘ శుద్ధ పౌర్ణమికి సమ్మక్క సారక్క ఉత్సవాలు జరిగే ముహూర్తం సమయానికే కామవరంలో శ్రీ గుబ్బల మంగమ్మ తల్లి, నాగ దుర్గాదేవి తల్లి, దుర్గమ్మ తల్లి, గద్దె రాజుల జాతర మహోత్సవాలు ప్రారంభిస్తామని తెలిపారు. ఆదివాసి, గిరిజన సంప్రదాయాలతో ఐదు రోజులపాటు ఈ జాతర మహోత్సవాలను నిర్వహి స్తామని చెప్పారు. గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది ఆరవ సంవత్స రంలోకి అడుగు పెట్టినట్లు చెప్పారు. ఈ ఉత్సవాలకు మూడవ రోజు, ఐదవ రోజు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని, మొక్కుబడులు చెల్లించుకుంటారని అన్నారు. చుట్టూ పచ్చని, ఎత్తైన కొండల నడుమ, దట్టమైన ఆహ్లాదకర అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఈ గిరిజన జాతర మహోత్సవాలకు మైదాన ప్రాంతాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడం విశేషంగా చెప్పారు.ఈ జాతర మహోత్సవాలను తెల్లం రమేష్, గోగుల రవి, తెల్లం ప్రసాద్, పొడియం తరుణ్, కేరమ్ గంగరాజు, తెల్లం బ్రహ్మయ్య, తదితర కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తున్నారు.

# మాజీ ఎంపీ హర్షకుమార్ వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్సీ ఐవి

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ




గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పిడిఎఫ్ మరియు యుటిఎఫ్ ను విమర్శిస్తూ మాజీ ఎంపీ హర్షకుమార్ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలను ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు (ఐవి) తీవ్రంగా ఖండించారు.బుధవారం సాయంత్రం కాకినాడ యుటిఎఫ్ హోం లో మీడియా సమావేశంలో ఐవి మాట్లాడుతూ పిడిఎఫ్ ఎల్లప్పుడూ ప్రజా పక్షమే అన్నారు. పిడిఎఫ్ ,యుటిఎఫ్ అధికార కూటమికి అమ్ముడుపోయారని ఆధారాలు లేని ఆరోపణలు చేయడం ఆయన స్థాయికి తగదన్నారు. నామినేషన్ ప్రక్రియ ఎన్నికల నిబంధనల ప్రకారమే జరిగిందని, ఇతర అభ్యర్థుల సమక్షంలోనే డివి రాఘవులు నామినేషన్ రిటర్నింగ్ అధికారి ఆమోదించారని తెలిపారు. కులం ముద్రలు పుట్టుకతో అందరికీ ఉండవచ్చు కాని పిడిఎఫ్ కి కుల పరమైన అభ్యర్థుల ఎంపిక గాని, కుల పరంగా ఓట్లు అభ్యర్థించడం గాని చేయదన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలలో పిడిఎఫ్ ప్రచారం చేస్తుందన్నారు. డివి రాఘవులు 40 సంవత్సరాలు ఉపాధ్యాయ ఉద్యమంలో ఉన్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, కార్మిక, పెన్షనర్లు, వివిధ ప్రజా సంఘాల ఉద్యమాల్లో భాగస్వాములు అయ్యారని తెలిపారు. హర్షకుమార్ తన అభ్యర్థి గుణగణాలు, అర్హతలు ప్రజలకు చెప్పి ఓట్లు అడిగితే బావుంటుందన్నారు. పిడిఎఫ్ అభ్యర్థిపై హర్షకుమార్ చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని ఐవి హితవు పలికారు. ఈ సమావేశంలో ఐవి తో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కాకినాడ పట్టణంలో పారిశుధ్య పనుల తనిఖీ చేస్తున్న కమిషనర్ భావన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా కాకినాడ నగరపాలక కమిషనర్ భావన బుధవారం తెల్లవారుజాము నుంచి పలు ప్రాంతాల్లో పర్యటించారు. దీనిలో భాగంగా కాకినాడ మెయిన్ రోడ్ లోని టౌన్ హాల్, రామాలయం తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణ తనిఖీ చేశారు. రోడ్లు, డ్రెయిన్ల పరిశుభ్రత, చెత్త సేకరణ ఎలా జరుగుతోంది? వంటి విషయాలపై ఆరా తీశారు. పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం వెహికల్ యార్డుకు వెళ్లి వాహనాలను పరిశీలించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
కాకినాడ

## అల్లి పూడి దళిత వాడాలో నాసా,షేబా సంస్థలు సేవాకార్యక్రమాలు

ప్రజా భూమి కోటనందూరు



దళితుల పక్షాన నిలిచి వారి సంక్షేమానికి అవిరళ కృషి చేస్తున్న నాసా సంస్థ తన సేవాకార్య క్రమాలను కొనసాగిస్తుంది. అల్లిపూడి దళిత కాలనీలో మంచినీటి వెతలపై జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జనరల్ శెక్రటరి నెమ్మాది సత్యనారాయణ నాసా దృష్టికి తీసుకెళ్ళారు స్పందించిన నాసా, షేబా సంస్థలు ముందుకు వచ్చి మంచినీటి బోరును వేయించారు ఈ బోర్డును ఇవాళ ఆసంస్థల ప్రతినిధులు మైక్ నైజర్, రాజా కులపతి ప్రారంభించారు ఈకార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య, శ్రీను,వెంకట రత్నం టీడీపీ నేతలు ముప్పిడి జమీలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ గెలిపించండి జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ యు కొత్తపల్లి మండలం యండపల్లి గ్రామంలో జనసేన పార్టీ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ,కూటమి ప్రభుత్వంలో బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తులు రాజశేఖర్ ని అఖండ మెజార్టీతో కూటమి ప్రభుత్వ లో నాయకులను నియోజకవర్గాల లో ఉన్న పట్టభద్రులు అభ్యర్థులు దగ్గరికి వెళ్ళి పేరాబత్తుల రాజశేఖర్ కి ఓటు వేసి గెలిపించాలని అన్నారు ,ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎలక్షన్ క్యాంపిగ్ లో భాగంగ శ్రీ పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి (1) ప్రాధాన్యత ను ఇచ్చి కూటమి అభ్యర్థి ని భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రుల ఓటర్ల అందరి ఇంటికి వెళ్లి ప్రసారం చేసిన పిఠాపురం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నీటి సంఘం అధ్యక్షులు మొరాల శెట్టి సునీల్ కుమార్ జనసైనికులు వీర మహిళలు కూటమి నాయకులు పాల్గొన్నారు

## శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన చైర్మన్ రమానందన్.

ప్రజా భూమి, లేపాక్షి



లేపాక్షి వీరభద్రాలయంలో ఈనెల 25 నుండి మార్చి ఒకటవ తేదీ వరకు శివరాత్రి బ్రహ్మో త్సవాలను నిర్వహించనున్నారు .శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వీరభద్రాలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం పరమానందన్ బుధవారం పరిశీలించారు. శివపార్వతుల రథాన్ని పరిశీలించి మరమ్మత్తులు ఏవైనా ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ఏడాది గతంలో కంటే మరింత వైభవంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించాలన్న తలంపుతో చైర్మన్ ముందస్తు జాగ్రత్తలను చేపట్టారు. ఉత్సవాల్లో ఎలాంటి చిన్న పొరపాటు కూడా దొరలకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఆలయాన్ని కూడా శుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## ఆపద సమయంలో పోలీసు సహాయం తీసుకోండి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఆపద సమయాలలో పోలీసు సహాయం పొందాలని,అందుకు హెల్ప్ లైన్ నెంబరు 112మరియు సైబర్ క్రైమ్ సమయంలో 1930కు ఫోన్ చేయాలని మహిళా రక్షక్ టీం సభ్యులు తెలిపారు. స్థానిక శశికాంత్ నగర్ లోని భాష్యం హైస్కూల్ బాల బాలికలకు మహిళా రక్షక్ టీం సేవలు, పోక్సో చట్టం, సైబర్ నేరాలు,మత్తుపదార్థాల వినియోగం, నష్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.బాలికలు ఇబ్బందులకు గురైతే వెంటనే ఆపత్కాల పోలీస్ నెంబర్ 9494933233 మరియు పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 112 మరియు సైబర్ నెంబర్ 1930 కి నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చున తెలిపారు.కార్యక్రమంలోమహిళా పోలీసు ఇన్స్పెక్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ తొలగింపులు, రాజకీయ వేధింపులు ఆపాలను కోరుతూ కార్మికుల ఆందోళన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ మెయిన్ రోడ్డు లో మధ్యాహ్నం భోజనం పథక కార్మికులు స్కూలు ఆయాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా కన్వీనర్ నర్ల ఈశ్వరి, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి మాట్లాడుతూ,మధ్యాహ్న భోజన పథక కార్మికులకు ధరలకు అనుగుణంగా విద్యార్థి మెనూ ఛార్జిను 20 రూపాయలకు పెంచాలని, స్కూల్లో పనిచేసే శానిటేషన్ కార్మికులు వేతనాలు పెంచాలని రాజకీయ వేదిక నరకండి అక్రమంగా తరలించిన వారు విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిరుద్యోగులపై స్థానిక నాయకుల పెత్తనం పెరిగి రాజకీయ వేదింపులకు పాల్పడుతున్నారని, తమ కార్యకర్తలను నియమించుకునేందుకు పనిచేస్తున్న కార్మికులను తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల వండిన బిల్లులు విడుదల చేయక అప్పుల భారం పెరిగిపోతుందని, ఇచ్చే 3 వేలు, 6 వేలు వేతనాలు కూడా నెలల తరబడి చెల్లించకపోతే కుటుంబాలను ఎలా పోషించుకోవలని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎప్పటికైనా మధ్యాహ్న భోజనం పథ కార్మికులను స్కూల్ ఆయాలా సమస్యలను పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు.ఈ ధర్నాలో స్కూల్ ఆయాలు కొప్పుశెట్టి కుమారి, సునీత, మేడిశెట్టి దేవి, పి పద్మ, వాసంశెట్టి సత్యవతి, మిడ్ డే మీల్ కు సంబంధించి, పి.సుబ్బలక్ష్మి, ఏ అనంతలక్ష్మి, అరుణ, పి.లలిత, ఎస్. సత్యవతి, డి సుబ్బలక్ష్మి, ఎల్.సీత తదితరులు.పాల్గొన్నారు.




## తుని మున్సిపాల్టీలో వైకాపాకు కౌన్సిలర్లు ఝలక్

### యనమల సమక్షంలో ముగ్గురు కౌన్సిలర్లు టీడీపీ లో చేరిక

ప్రజాభూమి తుని



జన నేత్రి యనమల దివ్య సుపరిపాలనకు విపక్ష వైకాపా విలవిలలాడుతోంది.సార్వత్రిక ఎన్నికల్లో జయభేరి మోగించిన యనమల దివ్య అపూర్వ మెజార్టీ అందించారు.అందుకు అనుగుణంగా గెలిచిన 8 నెలల కాలంలోనే పట్టణాభివృద్ధికి నిధుల వరద పారించిన యనమల దివ్య ప్రజాభ్యుదయ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.యువనేత్రి ఎలాంటి రాజకీయ వివక్షతకుచోటివ్వకుండా ప్రగతి పునాదులు పర్చడంతో విపక్ష వైకాపా నేతలు యనమల దివ్య నాయకత్వంలో పనిచేసేందుకు ముందుకు వస్తున్నారు.ఈనేపథ్యంలో తుని మున్సిపాల్టీలో కౌన్సిలర్లు వైకాపా కు ఝలక్ ఇచ్చారు.మాజీ ఎమ్మెల్యే దాడి శెట్టి రాజాకు గుడ్ బై చెప్పిన 4,23,28, వార్డు కౌన్సిలర్లు యనమల నాయకత్వానికి జై కొట్టారు.తేట గుంట క్యాంప్ కార్యాలయానికి వచ్చిన కౌన్సిలర్లు కర్రి దేవి, చింతకాయల భారతి, తుమ్మల పల్లి సుశీల తెలుగు దేశం పార్టీలో చేరారు.వీరికి పసుపు కండువాలు కప్పిన తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు టీడీపీలోకి ఆహ్వానించారు.వీరి చేరికను టౌన్ సీనియర్ నేతలు యినుగంటి సత్యనారాయణ, మోతుకూరి వెంకటేష్ ,మల్ల గణేష్, కుక్కడపు బాలాజీ స్వాగతించారు అభివృద్ధిని కాంక్షించే వారికి తెలుగు ద్వారాలు తెరిచే ఉంటాయని యినుగంటి స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు.టీడీపీలో చేరిన కన్సిలర్లను సీనియర్ నేతలు యనమల రాజేష్,యనమల లక్ష్మణరావు,పరవాడ తాత బాబు అరిగెల నర్సింహమూర్తి తదితరులు అభినందించారు

## రాజపూడి-మన్యంవారిపాలెం రోడ్డు పరిశీలించిన జనసేన జగ్గంపేట ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలంలో రాజపూడి నుండి మన్యవారిపాలెం వెళ్లే రోడ్డును బుధవారం జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ పరిశీలించారు. ఈ రహదారి అధ్వానంగా తయారవడంతో కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్డు పనులు ప్రారంభించారు. అయితే పనులు ప్రారంభించి రెండు నెలలు గడుస్తున్న పూర్తి చేయకపో వడంపై ఆయా గ్రామస్తులు ఈ విషయాన్ని జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన పరిశీలించడం జరిగింది. ఈ రోడ్డు పనులను మండల స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం, కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా రాళ్లు లేచిపోవడంతో ఆ రహదారిపై ప్రయాణించడానికి నానా అవస్థలు పడుతున్నామని ఆ గ్రామస్తులు తుమ్మలపల్లి రమేష్ ముందు వాపోయారు. దీనిపై తుమ్మలపల్లి రమేష్ వెంటనే పంచాయితీ రాజ్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. తక్షణం మండల స్థాయి అధికారులు ఈ రోడ్డు నిర్మాణంపై దృష్టి సారించి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గండికోట శ్రీను, మారోతి సూర్యచంద్రం, కానాటి శ్రీను, అప్పన్న, బొద్దు అప్పలరాజు, మొగులు ఏసు, నెమ్మది నరసింహ మూర్తి, కంద్రపు ప్రసాద్, నక్క వెంకన్న, గొంతున రాంబాబు మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడిగా కేశవ్

### అభినందించిన యనమల

ప్రజా భూమి తుని



పార్టీకి నిస్వార్థ సేవలందించే నేతలకు సముచిత స్థానం కల్పించడంలో తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు తీసుకుంటున్న నిర్ణయాలు అద్భుతం.విధేయతే కొలబద్దగా యనమల పదవుల పంపకాల్లో ఇస్తున్న ప్రయార్టీ క్యాడర్ కు మరింత ఉత్సాహం నింపుతుంది.తాజాగా జిల్లాలో ప్రాధాన్యత కలిగిన ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం చైర్మెన్ పదవిని సీనియర్ నేత కొయ్యా కేశవకు కట్టబెట్టారు.ఇవాళ కాకినాడలో పశుసంవర్ధక శాఖ నిర్వహించిన సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.మొత్తం 12 డైరెక్టర్ల స్థానాలను టీడీపీ మద్దతు దారులు ఏకగ్రీవంగా కైవసం చేసుకోగా యనమల సూచనలకు అనుగుణంగా చైర్మన్ గా కొయ్యా కేశవను డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతకు ముందు డైరెక్టర్లు గా కాపారపు రాము,ఉరుకుట్టు అప్పన్న,కొయ్య రాము కేశవరావు, గుండుమేను నారాయణమూర్తి, శ్రీనివాసరావు, తల్లమేకల ఏడుకొండలు, తోపాటి వెంకటేశ్వరరావు,బండి ఉమా మహేశ్,మట్టా గోవిందరాజు, మల్లిపూడి మురళీకృష్ణ, ఎలమంచిలి రంగారావు, సాదనాల రాంబాబు తదితరులు డైరెక్టర్లుగా ఎన్నిక కాగా వీరందరూ యనమల సూచన మేరకు కొయ్యా కేశవను చైర్మెన్ గాను,మట్టా గోవిందు ను వైస్ చైర్మెన్ గా ఎన్నుకున్నారు.ఎన్నిక అనంతరం నూతన పాలక మండలి కొయ్యా కేశవ్ నేతృత్వంలో యనమలను కలుసుకుని కృతజ్ఞతలు తెలియజేసారు.ఈసందర్భంగాయనమల మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారుల సంక్షేమానికి పాటు పడతూ ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.రథ సారథులను సీనియర్ నేతలు యనమల రాజేష్,యినుగంటి సత్యనారాయణ,మోతుకూరి వెంకటేష్, మల్ల గణేష్, కుక్కడపు బాలాజీ, పరవాడ తాతబాబు తదితరులు అభినందించారు

## జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో శివ కేశవుల ఊరేగింపు

ప్రజా భూమి గండేపల్లి.





జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శివ కేశవుల ప్రతిష్ట మహోత్సవానికి రాజమహేంద్రవరం గ్రామం దగ్గరలోని కాతేరు నుంచిశివ కేశవులు విగ్రహాలను ఊరేగింపుగా గండేపల్లి మండలం మురారి చేరుకున్నారు. కాతేరు నుండి శివుని విగ్రహంతో పాటు తిరుపతి నుంచి ప్రసన్న వెంకటేశ్వర స్వామి విగ్రహాలను జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి భారీ ఊరేగింపుతో విగ్రహాలను తీసుకు వెళ్లారు. ఏలేరు నది ఒడ్డున ప్రతిష్ట చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.బుధవారం జాతీయ రహదారి మురారి గ్రామం వద్ద గ్రామ టిడిపి నాయకులు జాస్తి వసంత్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రసాద్ వరణ్య సత్సంగ సభ్యులు, గ్రామంలోని భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని హారతులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ కుటుంబ సభ్యులతో పాటు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు పోతుల మోహనరావు , కందుల చిట్టిబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, ఎలమటి కాశి, సుంకవల్లి రమేష్ మరియు స్థానిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ జీవి హర్ష కుమార్ పట్టుబద్ర స్వతంత్ర అభ్యర్థి జీవీ సుందర్ తో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ప్రజాభూమి తుని



కాకినాడ జిల్లా తుని పట్టణంలో మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ పట్టబద్దుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి జీవి సుందర్ తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ఉపాధ్యాయులను పట్టభద్రులను కలిసి మేనిఫెస్టోను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన,మీడియా సమావేశంలో హర్ష కుమార్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వ్యవస్థల్ని గుప్పిట్లో పెట్టుకుని కుటిల రాజకీయాలు చేస్తుందంటూ విమర్శించారు. నామినేషన్ల సందర్భంగా జరిగిన విషయాన్ని వివరిస్తూ, కూటమి అభ్యర్థి నామినేషన్ లో అనేక తప్పులు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారి నామినేషన్ యాక్సెప్ట్ చేయడం జరిగిందని .పిడిఎఫ్ అభ్యర్థి నామినేషన్ విషయానికి వచ్చేసరికి ఆభరణాలు ఏమున్నాయి అన్న అన్నచోట ఖాళీగా వదిలినందుకు నామినేషన్ను తిరస్కరిస్తున్నామంటూ తెలపడం సుమారు 50 మంది అభ్యర్థుల మధ్య ఈ విషయాన్ని ఆర్ వో ప్రకటించారని తెలిపారు. అదే అభ్యర్థిని సాయంత్రం పోటీలో ఉన్నట్లుగా ప్రకటించి దళితుల ఓట్లను చీల్చేందుకు ప్రభుత్వం కుట్ర చేసింది అన్నారు. గతంలోనూ 2002లో తనను ఓడించేందుకు, చంద్రబాబు నాయుడు జిఎంసి బాలయోగి కేఏ పాల్ కుట్ర చేశారన్నారు. ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలల కావస్తున్నా ఎన్నికల హామీలు అమలు చేయలేదంటూ విమర్శించారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా సుందర్ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జీవి సుందర్ మాట్లాడుతూ, శాసనమండలిలో ప్రజల తరపున గొంతు వినిపించేందుకు తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. తుని పరిసర ప్రాంతాల్లో ఉపాధ్యాయులను సంఘ నాయకులు పట్టభద్రులను కలిసి మేనిఫెస్టో వివరించడం జరిగిందని అందరూ సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. దారా సురేష్ తంతటి కిరణ్ కుమార్ దళిత నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముద్రగడను పరామర్శించిన వైఎస్ఆర్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు అల్లి రాజబాబు యాదవ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, పోరాటయోధులు,మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఇంటిపై రెడ్ బుక్కు రాజ్యాంగంలో భాగంగా సైకోల దాడిని ఖండిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అల్లి రాజబాబు యాదవ్ అధ్యక్షతన జిల్లాలోని ఎంపీపీ, గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు ,వివిధ హోదాలో నాయకులు , కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి ముద్రగడ పద్మనాభం ని,ఆయన తనయుడు పత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరి ని కలిసి సంఘీభావం తెలపటం జరిగినది . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ హామీల అమలు చేయక, డైవర్షన్ రాజకీయాలలో భాగంగా రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో దాడులు చేస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారని, వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన అందరికీ విద్య ,వైద్యం, నివాసం, నినాదాన్ని వారి తనయుడిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు అడుగులు ముందుకు వేసి అర్హత గల ప్రతి ఒక్కరికి కులం చూడ%శీ%, మతం చూడ0,పార్టీ చూడ0, అని అమలు చేస్తే, కూటం ప్రభుత్వం వచ్చిన తర్వాత వారి యొక్క ఆశయాలను తుంగలో తొక్కి, బీసీ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల పిల్లలను చదువులకు దూరం చేస్తూ వారి తల్లిదండ్రుల ఉసురు పోసుకుంటూ రెడ్బుక్ రాజ్యాంగం అని సంకల గుద్దుకుంటున్న మీ ప్రభుత్వానికి చమర గీతం పాడే రోజు దగ్గరలోనే ఉంది అని ఈ సందర్భంగా హెచ్చరించారు, తూర్పుగోదావరి జిల్లాలో దాడుల సంస్కృతి ఇది వరిలో లేదని, ఇటువంటి దాడులు పునరావృతమైతే మేము ఏంటో తెలియజేస్తామని వక్తలు హెచ్చరించారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల వారికి మనమంతా అండగా ఉండి వారికి ఏ అవసరం వచ్చినా మనమంతా ఉమ్మడిగా వారికి మద్దతుగా పోరాడుదామని ఈ సందర్భముగా తెలిపారు



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## కుంభమేళకు బయలుదేరిన ఆర్‌టిసి బస్సులు



ప్రజాభూమి అమలాపురం
అంబేద్కర్ కోనసీమజిల్లా అమలాపురం డిపోనుండి కుంభమేళాకు ఆరు బస్సులు ప్రయాణీకులతో బుధవారము బయలుదేరాయి. డిపో మేనేజర్ సిహెచ్ ఎన్ ఎన్ మూర్తి జిల్లా ప్రజారవాణా ధికార ఇతరితర అధికారులు ప్రారంభించారు.

## పట్టభద్రులు టిడిపి ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం



ప్రజాభూమి అమలాపురం
ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు పట్టభద్రులు నియోజకవర్గం నుండి ఎంఎల్‌సిల నామినేషన్ లపర్వం ముగియడంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ అమలా పురం పట్టణంలో బుధవారము ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అమలాపురం ఎం ఎల్ ఏ అయితాబత్తుల ఆనందరావు కూటమిఅభ్యర్థి రాజశేఖ రను గెలిపించాలని పట్టభద్రులను అర్థించారు. వారితోపాటు రాష్ట్ర మార్క్ ఫెడ్ కార్పొ రేషన్ చైర్మన్ ఎం ఎల్ సి ఎన్నికల పరిశీల కులు కర్రోతు బంగార్రాజు నియోజక ఎన్నికల పరిశీల కులు పెచ్చెట్టి బాబు ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు ఐ ఎన్ టియుసి అధ్యక్షులు వల వల శివరావు ఎం డి బషీర్ కుంచే రమేష్ మల్లి బాబు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు కోడిగుడ్లు పంపిణీ నిలుపుదల జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



ప్రజాభూమి అమలాపురం
బర్డ్ ఫ్లూ తో కోళ్లు మరణిస్తున్న నేపథ్యంలో వారం రోజులు పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు కోడిగుడ్లు పంపిణీ నిలిపివేయాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కలెక్టర్ రావిరాల మహేశ్ కుమార్ ఆదేశించారు. బుధవారము కలెక్టరేట్ నుంచి జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎమ్మార్వో, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో చర్చించారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సాంఘిక వసతి గృహాలు, గురుకుల పాఠశాలల పిల్లలకు కోడిగుడ్లు సరఫరా నిలిపివేయాలన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను ఆదుకున్న ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్



ప్రజాభూమి అమలాపురం
ఇటీవల ఈదరపల్లి బొంతువారి పేట లో జరిగిన అగ్ని ప్రమాదానికి సంబంధించిన ఐదు బాధిత కుటుంబాలకు ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా శాఖ నాయకులు 25 వేల రూపాయల విలువగల నిత్యావసర సరుకులను, బియ్యం, బట్టలను అందించారు. అదేవిధంగా ఒక్కొక్క కుటుంబానికి 2000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు . ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బత్తుల నకుల రాజు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున జిల్లా వ్యాప్తంగా చేస్తున్న సేవలను వివరించారు. గతంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అనేక మండలాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వారిని ఆదుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఈదరపల్లి గ్రామ పెద్దలు ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు, జిల్లా ఉపాధ్యక్షులు నేరేడుమిల్లి సత్యనారాయణ, అమలాపురం మండల శాఖ అధ్యక్షులు బిఎస్సార్ ప్రసాద్, కోశాధికారి సాధనాల సత్యనారాయణ, మంగం సుధాకర్, అంబటి త్రిమూర్తులు, జనిపెళ్ల లోవరాజు, నూకపెయ్యి గంగాధర్, గ్రామ పెద్దలు బూల విజయ్, గూటం సాయి, మాకే సిద్దు, తదితరులు పాల్గొన్నారు..

## గీత కార్మికుడు శ్రీనివాసరావు కుటుంబానికి చప్పిడి పరామర్శ....!



ప్రజాభూమి, రామచంద్రపురం.
శెట్టి బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు గీత కార్మికుడు శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించారు ఈ మేరకు బుధవారం ఆయన మండల కేంద్రమైన కరపగ్రామంలో పెంకే శ్రీనివాసరావు అనే గీత కార్మికుడు సుమారు 45 సంవత్సరాల వయసు గల అతను చెట్టుపై కల్లు గీస్తుండగానే గుండె పోటుతో చెట్టుపైనే మరణించడం జరిగింది . దీంతో విషయం తెలిసిన చప్పిడి వెంకటేశ్వరరావు ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి సంతాపం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీ తో ఈవిషయమై సంప్రదించి అదేవిదంగా రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబుతో కూడా సంప్రదించి తగు న్యాయం చేకూరుస్తామని ఈసంధర్భంగా డాక్టర్ చప్పిడి ఆకుంబానికి భరోసా ఇచ్చారు .

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం....!

### - హసన్ బాధ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు.



ప్రజాభూమి, రామచంద్రపురం.
పరిసరాల పరిశుభ్రత ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు జీవించగలరని హసన్ బాధ గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు సూచన మేరకు గ్రామంలో శానిటేషన్ పనులలో భాగంగా డ్రెయినేజీలలో పేరుకుపోయిన చెత్త,మట్టి పూడికలను తొలగించి , వెంటనే శానిటేషన్ పనులు నిర్వహించారు.అయితే ఈ పనులను ఆయన దగ్గరుండి శానిటేషన్ పనులను పరిశీలించారు. అలాగే గ్రామంలో ప్రతీ ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈసందర్భంగా గ్రామస్థులకు సర్పంచ్ సతీష్ రావు సూచించారు.

## మోడరన్ కాలేజీ జేఈఈ ర్యాంకర్స్ ని సత్కరించిన మంత్రి తండ్రి సత్యం ....!




ప్రజాభూమి, రామచంద్రపురం.
మోడ్రన్ కాలేజీ జేఈఈ ర్యాంకర్స్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం చేతుల మీదుగా సత్కరించారు. ఈ మేరకుమంగళవారం ప్రకటించిన జెఈఈ ఎంట్రన్స్ పరీక్షల్లో మోడరన్ జి.ఆర్.సి జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించి రామచంద్రపురం పట్టణంలో అగ్రగామిగా నిలవడంతో పాటు అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. దేగల శ్రీ అంజి 97.22, బల్ల జస్వంత్ 93.07,డి. నీరజ 88.88,పి. భారతి 88.31,జి. వి. సాయిదుర్గా 86.36,జి. భవాని 86.26,పి. కె. ఎస్. ఉదయ్ 85.75 ఎ. వివేక్ సత్య సాయి 82.11 పర్సెంటైల్ సాధించారని తెలిపారు వీరితో 70 పర్సంటైల్ పైన మరో నలుగురు విద్యార్థులు సాధించినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి రావు తెలిపారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో బుధవారం జరిగిన అభినందన సభలో విజేతలను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ అతి తక్కువ ఫీజులతో అత్యున్నత జాతీయస్థాయి ర్యాంకులు సాధిస్తున్న మోడరన్ విద్యార్థులు నియోజకవర్గ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. ఇటువంటి ఘనత సాధించిన మోడరన్ విద్యాసంస్థల అధినేత జి. వి. రావు అభినందనీయులని అన్నారు.ఈ సందర్భంగా లయన్ జి. వి. రావు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి విద్యార్థుల సమాహారమైన తమ మోడరన్ జూనియర్ కాలేజీలో ఇటువంటి అత్యుత్తమ స్థాయి పర్సంటైల్ సాధించడం ఆనందదాయకం అన్నారు.ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ 90 పర్సంటైల్ దాటి ఇద్దరు, 85 పర్సంటైల్ దాటి ఎనిమిది మంది,మొత్తం మీద 70 పర్సంటైల్ దాటి 14మంది సాధించి జేఈఈ అడ్వాన్స్ కి అర్హత సాధించినట్లు పేర్కొన్నారు.అలాగే ఏప్రిల్ నుంచి ప్రారంభం కాబోయే జెఈఈ రెండో సెషన్ కి ప్రణాళిక బద్ధంగా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. అతి తక్కువ ఫీజులతో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్న సంస్థగా తల్లిదండ్రులు, విద్యావేత్తలు, పట్టణ ప్రముఖులు తమ సంస్థను అభివర్ణించడం తమకు మరింత ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు.

## సీతానగరం మండలం మిర్తిపాడులో కోళ్ల ఫారం లో డేంజరస్ జోనుగా అలర్ట్ చేసిన అధికారులు,పోలీస్, వైద్య బృందం..






ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
సీతానగరం మండలంలో కోళ్ల ఫారం వద్ద రెడ్ జోన్ గా ప్రకటించడంతో పాటుగా ఫ్లెక్సీల పెట్టి నిషేధిత ప్రాంతంగా డేంజర్ గుర్తులను అధికారులు ఏర్పాటు చేశారు.మిర్తిపాడు గ్రామంలో ప్రజలను అలెర్ట్ చేస్తూ పోలీసులు, వైద్యులు మైకుల ద్వారా ప్రజలను అలెర్ట్ చేస్తున్నారు. సీతానగరం మండలంలో ఉన్న 15 కోళ్ల ఫారాలలో మెడికల్ బృందాలుతో జరుగుతున్న పర్యవేక్షణ అధికారులు చేపట్టారు. గ్రామంలోని ఇంటింటికి మెడికల్ బృందం సర్వే నిర్వహిస్తూ, శానిటేషన్ పనులు అధికారులుచేస్తున్నారు..ఇదే క్రమంలో ఇప్పటికే పలు కోళ్ల ఫారాలలో ఉన్న కోళ్లను సైతం తరలించేసినట్లు కొంతమంది కోళ్ల ఫారం యజమానులు తెలిపారు.మిర్తిపాడు గ్రామంలో ఇప్పటికే 144 సెక్షన్ కూడా అమలులో ఉండడంతో గ్రామంలో పోలీస్ పికెట్ నిర్వహిస్తున్నారు.

## బిజెపి పట్టణ నూతన కమిటీ ఏర్పాటు....!పట్టణ అధ్యక్షులుగా శ్రీనివాస్.



ప్రజాభూమి,రామచంద్రాపురం.
రామచంద్రాపురం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు దునే శ్రీనివాసు ఆధ్వర్యంలో కేశవ రాఘవేంద్రరావు స్వగృహంలో బిజెపి పట్టణ సమావేశం నిర్వహించి నూతన పట్టణ కమిటీని ఎన్నుకున్నారు.దీంతో 16 మంది సభ్యులు తో కూడిన కామిటిని బుధవారం ప్రకటించారు. ఈకార్యక్రమానికి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి వెంకటేశ్వరరావు (బాబి మాస్టర్)అధ్యక్షత వహించారు.

### నూతన కమిటీ సభ్యులు వీరే.


అధ్యక్షులు గా దునే.శ్రీనివాసు ,ఉపాధ్యక్షులు గా కులపాకల వెంకటరమణ ,ఖండవల్లిసత్యనారాయణ, చొల్లంగి రాంబాబు ,వడ్డాది నాగార్జున ,కొనపాల గణేష్ ,అనుపోజు సుబ్రహ్మణ్యం లు,ప్రధాన కార్యదర్శులు గి మాధవభట్ల కృష్ణమూర్తి ,కొప్పిశెట్టి శ్రీను ,కార్యదర్శులుగా అంకం ధనరాజు ,ఫిలుకనా లక్ష్మీ భార్గవి, కొనపాల రేవతి ,అనంతలక్ష్మీ ,రాజ్యలక్ష్మీ ,కె. ఆదిత్య లు,కోశాధికారిగా గుండుబోగుల ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకుని ప్రకటించారు. ఈకార్యక్రమంలో రామచంద్రాపురం అసెంబ్లీ కో కన్వీనర్ సలాది శేఖర్, పార్టీ సీనియర్ నాయకులు కొట్టువాడ హరిబాబు,యంద్ర బుల్లబ్బులు, సలాది సతీష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గౌతమీ కాయిర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కొబ్బరి ఉత్పత్తులను పరిశీలించినకోనసీమ కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం
రహదారులు కాలువ గట్ల నిర్మాణంలో ఉపయోగించే జియో టెక్స్టైల్స్ ను జిల్లాలోని డిమాండ్కు అనుగుణంగా ఉత్పత్తి చేయాలని కడియపులంక కాయిర్ క్లస్టర్ యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. బుధవారం కలెక్టర్ ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలోని కడియపులంక కాయిర్ క్లస్టర్ను పరిశ్రమల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. 2017 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా గౌతమి కాయిర్ అసోసియేషన్ వారు కొబ్బరి ఉత్పత్తులను తయారు చేసుకునే కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుచేయడానికి 4 కోట్ల 11 లక్షల రూపాయలు మంజూరు చేసిందని పరిశ్రమల అధికారులు కలెక్టర్కు వివరించారు. కామన్ ఫెసిలిటీ సెంటర్లో ఏర్పాటుచేసిన కొబ్బరి నుంచి పీచు, తాళ్లు , కాయిర్పెట్లు, జియో టెక్స్టైల్స్ తయారు చేసే యంత్రాలను కలెక్టర్ పరిశీలించి అధికారులను, యాజమాన్యాలని అడిగి తయారుచేసే పద్ధతులను గురించి తెలుసుకున్నారు. జియో టెక్స్టైల్స్ ను ఎలా తయారు చేస్తారు..? జియో టెక్స్టైల్స్ ను రోడ్లు కాలువ గట్ల నిర్మాణంలో ఉపయోగించడం వలన ఏ మేరకు ప్రయోజనం చేకూరుతుంది.. అనే అంశాల గురించి ఆరా తీశారు. జిల్లాలో రహదారులు కాలువ గట్ల నిర్మాణంలో జియో టెక్స్టైల్స్ ను ఉపయోగించడానికి డిమాండ్కు అనుగుణంగా జియో టెక్స్టైల్స్ ను ఉత్పత్తి చేసే విధంగా సంబంధిత యాజమాన్యాలు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ప్రసాద్, గౌతమి కాయర్ క్లస్టర్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకృష్ణ, ఏడి ఇండస్ట్రీస్ శివరామకృష్ణ, కాయర్ బోర్డ్ ట్రైనర్ రమేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేరాబత్తులకు మద్దతుగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి ప్రచారం



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరానికి మద్దతుగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఆయన 29, 30 డివిజన్లలో టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా డివిజన్లలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుసుకుని పేరాబత్తులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి విజయం చేకూర్చాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కొక్క సమస్య పరిష్కారం అవుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల ఆదరాభిమానాలను విశేషంగా పొందుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. గ్రాడ్యుయేట్ల సమస్యలను, యువత ఆశలను శాసనమండలిలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం వినిపిస్తారని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుసు కొని, వారితో మాట్లాడి, కూటమి అభ్యర్థికి ఓట్లు పడేలా చూడాలని స్థానిక నాయకు లకు సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖర్ గెలిచి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. మీ అమూల్యమైన ఓటును ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజ్ఞానవంతుడు పేరాబత్తుల రాజశేఖరానికి వేయాలని గ్రాడ్యుయేట్లను కోరారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపునకు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా పోటీలో ఉన్న రాజశేఖర్‌ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతుల రక్షణ సంక్షేమం కోసం నూతన సమగ్రమైన చట్టాన్ని వెంటనే తీసుకురావాలి.

### కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి.టి రామాంజనేయులు.



ప్రజాభూమి, పుట్లూరు.
కౌలు రైతుల రక్షణ సంక్షేమం కోసం నూతన సమగ్రమైన చట్టాన్ని వెంటనే తీసుకురావాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పుట్లూరు మండల తహసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది .ఈ సందర్భంగా కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు మరియు రైతు సంఘం మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ రైతు సంగం మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో కౌలు రైతులు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారు, కౌలు రైతులకు మాత్రం ప్రభుత్వం నుండి ఎటువంటి పథకాలు బ్యాంకు రుణాలు ఏమి అందడం లేదు కనీసం కౌలు గుర్తింపు కార్డులు కావాలన్నా భూ యజమాని సంతకం ఉండాలని ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల చట్టం 2019లో నిబంధనలు ఉండడంతో భూ యజమానులు ఎవరు సంతకం పెట్టడానికి ముందుకు రావడం లేదు ఈ కారణం గా కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందలేకపోతున్నారు కొంతమంది భూ యజమానులు తమ కుటుంబ సభ్యులకి తమ చెప్పు చేతుల్లో ఉన్నవారికి బినామీ దారులకు గుర్తింపు కార్డులు ఇప్పించుకుంటానన్నారు కనుక కౌలు రైతుల ఆత్మహత్యలు నివారణ చేయడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి అదేవిధంగా గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని ప్రళయం లేకుండానే వాస్తవ సాగు దారులను గుర్తించి వారికి కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయాలని గుర్తింపు కార్డులు పొందిన వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం సాగు చేస్తున్న భూమి యొక్క స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా 2 లక్షల వరకు హామీలేని పంట రుణాలు మంజూరు చేయాలని కౌలు గుర్తింపు కార్డులు పొందలేని కౌలు రైతులకు కౌలు మిత్ర గ్రూప్ ఏర్పాటు చేసి వడ్డీ రాయితీ పంట రుణాలు అందించాలని భూమిలేని కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం కింద తక్షణమే 20 వేల రూపాయలు పెట్టుబడి సాయం అందించాలని కౌలు రైతులు పండిస్తున్న అన్ని రకాల పంటలకు బీమా పథకాన్ని వర్తింపజేసి ప్రీమియం మొత్తాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలని ప్రకృతి విపత్తులో చీడపీడలు సంభవించి పంటలు దెబ్బతిన్న సందర్భంలో బీమా పరిహారాలు ఇన్పుట్ సబ్సిడీ కౌలు రైతులకే అందించాలని దేవాదాయ ధర్మాదాయ వక్ఫ్ భూములను సాగు చేస్తున్న కౌలు రైతులందరికీ వ్యవసాయ ఉద్యాన పథకాలను బ్యాంకులో ఇచ్చే పంట రుణాలు తదితర పథకాలు వర్తింపచేయాలని కౌలు రైతులు పండిస్తున్న పంటలను ఈ పంటలో నమోదు చేసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునే విధంగా వెసులుబాటు కల్పించాలని ఇటీవల కాలంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కౌలు రైతులకు తక్షణమే ఎక్స్ గ్రేషి యా చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రైతు సంఘం నాయకులు అంకిరెడ్డి బాల నరసింహుడు నాగలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అర్చకులపై దాడి అమానుషం

ప్రజాభూమి పోరుమామిళ్ల :

చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పోరుమామిళ్ల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కే. మధు స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం దైవ సేవలో పాల్గొంటూ సర్వేజనా సుఖినోభవంతు అని ఆశీర్వదించే అర్చకుల మీద హింసపూరితంగా దాడి చేయడం హేయమైన చర్యగా దీన్ని ఖండిస్తున్నాను నిత్యం చిలుకూరు బాలాజీ దేవస్థానంలో ప్రధాన అర్చకులుగా విశేష సేవలు అందిస్తు దైవ సేవతో పాటు అర్చకుల సంక్షేమం కొరకు హిందూ ధర్మం కోరుకు తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు కృషి చేస్తున్న రంగరాజన్ పై దాడి చేయడం దురదృష్టకరమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే రాష్ట్రప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షించాలని చెప్పి స్వామి దేవస్థానం అర్చకులు కే మధు స్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## సచివాలయం ముందు మురికినీటిని పట్టించుకోని అధికారులు

ప్రజాభూమి పోరుమామిళ్ల



పోరుమామిళ్ల పట్టణంలోని సచివాలయం1 ఎదురుగా ప్రధాన రహదారిలో మురికి నీరు రోడ్లపైకి రావడంతో ప్రయాణికులు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ పబ్లిసిటీ ఆఫీసర్ ఫణి రావు పేర్కొన్నారు. ఈ దారిలో నిత్యం అధికారులు ప్రజాప్రతినిధులు వెళుతూ ఉంటారని వారు చూసి చూడంగానే వివరించడంపై ఆయన మండిపడ్డారు. ఈ విధంగా మురికిని రోడ్ల పైకి రావడంతో ప్రజలు విషజ్వరాలు,పలు రోగాల బారిన పడే అవకాశం ఉందని వారన్నారు. వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించి మురికి నీరు రోడ్లపైకి రాకుండా పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## శివలింగాని తాకిన సూర్యకిరణాలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల పట్టణంలో బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం ప్రాతక్కాలము నందు సూర్యకిరణాలు శివలింగాన్ని తాకడం జరిగింది. ఇలా ప్రతి ఏటా శివరాత్రి ముందస్తు రాక వస్తుండడంతో సూర్య భగవానుడు మహాశివరాత్రి సూచికగా తన కిరణాలు శివలింగం పై పడటం అనేది ఇక్కడ విశేషము. రానున్న ఫిబ్రవరి 26 తేదీ మహాశివరాత్రి సందర్భంగా సూర్య భగవానుడు ఇలా ప్రతి ఏటా కిరణాలు స్వామివారిని తాకటం పూర్వం నుంచి ఆనవాయితీ గా వస్తున్నది, కనుక భక్తులందరూ అధిక సంఖ్యలో దేవాలయం చేరుకొని స్వామివారికి రుద్రాభిషేకాలు చేయడం జరిగినది ఈ అభిషేకాలు ఆలయ అర్చకుడు ప్రధాన కార్యదర్శి మధు స్వామి బ్రహ్మత్వంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల (లింగాల)



లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న శ్రీ లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో కొమెర పెద్ద కుళ్లాయప్ప 9వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు ఆయన భార్య వెంకట లక్ష్మమ్మ, కుమారులు కొమెర వెంకట కుళ్లాయప్ప, కొమెర హరినాథ్ అన్నదాన కార్యక్రమం బుధవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో ఆనందం ఇచ్చిందని, ప్రతి ఒక్కరు అన్నదాన కార్యక్రమాలు చేసి మానవత్వాన్ని చాటుకోవాలన్నారు. ప్రతి ఇంటిలో జరిగే శుభాకాంక్షలు ఈ విధంగా వృద్ధాశ్ర మంలో నిర్వహించడంతో మానవత విలువలు పెరుగుతాయని మంచి తృప్తి సంతోషం కలిగిస్తాయ ని తెలిపారు. ముమ్మందు ఆశ్రమం కు మరింత సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు .సేవ చేయడమే లక్ష్యంగా తమ వంతు ఈ చిన్న సహాయంగా మానవత్వంతో ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని దేవుడు సహకరిస్తే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో కోడళ్ళు శిరీష , లక్ష్మీదేవి మనమరాలు, మనవళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన చెల్లించాలని ఎస్ టి యు డిమాండ్

ప్రజా భూమి పోరుమామిళ్ల:



సుదీర్ఘ కాలం ప్రభుత్వ సర్వీసులో ఉండి పదవీ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన బెనిఫిట్స్ ను రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన చెల్లించకుండా కాలయాపన చేయడం శోచనీయం అని గత కొన్ని నెలల నుంచి గ్రాట్యుటీ,కమిటేషన్, ప్రావిడెంట్ ఫండ్,ఎపిజెఎలై తుదిచెల్లింపులపై పరిపాలన అనుభవం గల కూటమి ప్రభుత్వం స్పందించడం లేదని వెంటనే స్పందించి పదవీ విరమణ పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పించాలని ఎస్ టి యు సిపిఎస్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ యు. సుబ్రమణ్యం డిమాండ్ చేశారు.

## భక్తి శ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తీ శ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించినట్లు ఆలయ ఇఓ విశ్వనాథరెడ్డి తెలిపారు. మాఘ పౌర్ణమి సందర్భంగా బుధవారం అర్చకుడు అచ్యుత్ నారాయణ నేతృత్వంలో ఈ కార్యక్రమం చేపట్టారు. అలాగే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ఇఓ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ మాఘమంటే యజ్ఞమని, దైవకార్యాలు చేసేందుకు మాఘమాసాన్ని అత్యున్నతమైందిగా పెద్దలు ప్రస్తుతించారన్నారు. ఈ మాసంలో పరమ విశిష్టమైన రోజు మాఘ పౌర్ణమి అన్నారు. ఈ రోజు చేసే నది, సముద్ర స్నానాలు, పూజలు అపారమైన ఫలాలను ఇస్తాయని శాస్త్రులు చెబుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పర్యటన దిగ్విజయంగా జరగాలి

### - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళ నాడు, కర్నాటక రాష్ట్రాల్లో పర్యటించనున్నారని, ఆ పర్యటన దిగ్విజయంగా పూర్తి కావాలని అందుకోసం జన సైనికులు ప్రత్యేక పూజలు నిర్వహించాలని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ నెల 12,13,14 తేదీల్లో పర్యటించి ఆ ప్రాంతాల్లో ఉన్న ఆలయాలను పవన్ కళ్యాణ్ సందర్శించడం జరిగుతుందని చెప్పారు. తమ నాయకుడు పవన్ కళ్యాణ్ వెన్నుముక లో విప్ లాష్ గాయం తో బాధపడుతున్నా నాలుగున్నర సంవత్సరాల క్రితం చెల్లించాల్సిన మొక్కుబడులను తీర్చుకోవడానికి ఆరోగ్యం సహకరించక పోయినా ఆలయాలను దర్శించుకోవాలనే సంకల్పంతో వెళుతున్నారని తెలిపారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం

### గోవిందా నామస్మరణతో మార్మోగిన పులివెందుల పురవీధులు

### పండుగ వాతావరణం లో రథోత్సవం

ప్రజాభూమి, పులివెందుల





శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం తెల్లవారుజాము నుంచే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు వరదాచా ర్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ పద్మావ తి సమేత కళ్యాణ వెంకటరమణ స్వామి ఉత్సవ విగ్రహాలను రథంలో ఉంచి అంగరంగ వైభవంగా రథోత్సవం నిర్వహించారు ఈ రథోత్సవం పులివెం దుల ప్రజలకు ఒక పండుగలా సాగింది. గోవిందా గోవిందా వెంకటరమణా గోవిందా అంటూ గోవిందుని నామస్మరణతో పులివెందుల పురవీధులు మార్మోగాయి. ఈ రథోత్సవం ఎటు చూసినా భక్తులతో సందడిగా మారింది ఈ రథోత్సవం ముందు ఆకర్షించే విధంగా ముగ్గులు వేసి రథోత్స వాన్ని ముందుకు సాగించారు.కోలాటాలు, విన్యా సాలు, గోవింద నామస్మరణతో భక్తులు, యువత రథాన్ని లాగుతూ రథోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.సాంస్కృతిక నాట్యాలు చేసి విశేషం గా ఆకట్టుకున్నాయి. దేవతల వేశా దారణలతో రథోత్సవం భక్తిశ్రద్ధలతో సాగింది ఈ రథోత్సవం వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి పూలంగళ్ల మీదుగా పాత గంగిరెడ్డి హాస్పిటల్, ముత్యాలమ్మ వీధి, జెండా మాన్ వీధి, అమ్మవారి శాల వీధి ప్రాంతాల నుండి వెంకటేశ్వర స్వామి ఆలయానికి సాయంత్రం చేరుకుంది. భక్తులు రథోత్సవంలో స్వామిని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. మీ రథోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా డి. ఎస్. పి మురళి నాయక్ ఆదేశాల మేరకు అర్బన్ సీఐ నరసింహులు, ట్రాఫిక్ సిఐ హాజీవల్లి లు సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేశారు

### ఏడుకొండలవాడా గోవిందా అంటూ స్వామిని దర్శించుకున్న ప్రముఖులు

శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం నిర్వహించిన రథోత్సవంలో వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, పులివెందుల వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కిషోర్, శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవిలు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని దుశ్శాలవా లవాతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించారు.

## సైకిల్ ఎక్కిన 13 వ వార్డు కౌన్సిలర్ :వైకాపా నుండి టిడిపిలోకి కౌన్సిలర్ల వలసలు

### చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి

### కొద్ది రోజుల్లో పులివెందులలో వైసీపీ పార్టీ ఖాళీ అవ్వబోతుంది

### నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



మున్సిపాలిటీ పరిధిలో వైకాపా కౌన్సిలర్లు వరుస గా టిడిపి పార్టీ వైపు చూస్తున్నారని, ఇప్పటికీ ఇద్దరు కౌన్సిలర్లు వైకాపా ను వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. బుధవారం వెలమారపల్లె గ్రామానికి చెందిన 13 వ వార్డు కౌన్సిలర్ రంగనాయకులు టిడిపి కార్యాలయంలో వైకాపాను వీడి బీటెక్ రవి ఆధ్వర్యంలో టిడిపి పార్టీలో చేరారు. టిడిపి పార్టీలో చేరిన రంగనాయకులకు బీటెక్ రవి పార్టీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపి కౌన్సిలర్ రంగనాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, సూపర్ సెక్స్ పథకాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయని, ఆయన అన్నారు. బీటెక్ రవి నాయకత్వంలో పనిచేయడం చాలా సంతో షంగా ఉందన్నారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి పులివెందుల మున్సి పాలిటీని కైవశం చేసుకుం టుందన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి జరిగింది శూన్యమన్నారు. మా ఊరిలో రోడ్డు లేక చాలా ఇబ్బందులకు ప్రజలు గురవుతున్నారన్నారు. ఎన్ని మార్లు వారి దృష్టికి తీసుకు వెళ్లిన పట్టించుకోని పాపాన పోలేదన్నారు. టిడిపి హయంలో మా గ్రామం బాగుపడుతున్న ఉద్దేశంతో పార్టీలో చేరడం జరిగింద న్నారు. బీటెక్ రవి నాయకత్వంలో పులివెందుల నియోజకవర్గ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జి బీటెక్ రవి మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో ఐదేళ్లలో అభివృద్ధి జరిగింది ఏమీ లేదన్నారు. ఉన్న వాటిని పగలగొట్టి కోట్ల రూపాయలు వృధా చేయడం జరిగిందన్నారు .పులివెందుల మున్సిపాలిటీలో ఇటీవలగా నీటి అవసరాల కోసం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయం మా దృష్టికి వచ్చిన వెంటనేఎక్కడ అవసరమైతే అక్కడ బోర్లను వేయించి నీటి సమస్య లేకుండా తీర్చడం జరిగిందన్నారు. పులివెందుల లో రోడ్ల సమస్యలు నీటి సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని జగన్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని

పార్టీపై జగన్ పై నమ్మకం లేకే కౌన్సిలర్లు వైకాపా పార్టీని వీడి టిడిపి పార్టీలో చేరుతున్నారన్నారు.

రానున్న రోజుల్లో భారీ ఎత్తున చేరికలు ఉంటాయ ని ,మరి కొద్ది రోజుల్లో పులివెందుల నియోజకవ ర్గంలో వైసిపి పార్టీ ఖాళీ అవుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు అన్నా రెడ్డి ప్రసాద్ రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకుడు సిద్దయ్య, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నా రు.

## భోజనం, త్రాగునీరు వసతుల ఏర్పాట్లకు రాజీ పడవద్దు

### బిసి బాలికల వసతి గృహంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన భూమిరెడ్డి ఉమాదేవి

ప్రజాభూమి, పులివెందుల





పులివెందుల మండలం పరిధిలోని నల్లపురెడ్డి పల్లి గ్రామంలోని బిసి బాలికల పాఠశాలలో కాంపౌండ్ వాల్ , నీటి బోర్ కు శంకుస్థాపన చేసి పనులను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చొరవతో బాలికల వసతి గృహం మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించడం జరిగిందని ఆమె అన్నారు.బీసీ బాలికల వసతి గృహం కాంపౌండ్ వాల్, నీటి బోర్ పంపు కు, టాయిలెట్స్ మరమ్మత్తుల కోసం, కిటికీ మెస్ ల కోసం, డోర్ రిపేర్ల కోసం, ఫ్యాన్లు, కాంపౌండ్ వాల్ చుట్టూ వీధి లైట్లు, చిన్న చిన్న మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.గడిచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి విద్యార్థుల భవిష్యత్తుతో వైకాపా ప్రభుత్వం ఆటలాడుతుందని ఆమె మండిపడ్డారు.ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.హాస్టల్లో చదివే ప్రతి విద్యార్థి రక్షణ ఉపాధ్యాయులు సిబ్బంది బాధ్యత అన్నారు.మీ మీద నమ్మకంతో విద్యార్థుల తల్లి తండ్రులు హాస్టల్స్ లలో వదులుతున్నారు అన్నా రు. వారిని కంటికి రెప్పలా చూసుకోవలసిన బాధ్యత మీదని ఆమె పేర్కొన్నారు. భోజనం, త్రాగునీరు, వసతుల ఏర్పాట్లలో రాజీ పడొద్దని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని ఆమె అన్నారు .మీకు ఏ అవసరం వచ్చినా, ఏం కావాలన్నా, నాకు ఒక్క కాల్ చేస్తే మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని విద్యార్థుల కు ఆమె హామీ ఇచ్చారు. అంతకుముందుగా వార్డెన్ ఆమెకు నా స్వాగతం పలికి దుష్యాల్వాతో, పూలహారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో . ఏ ఎస్ డబ్ల్యూ టి రామాంజనేయులు , వార్డెన్ లింగాల సుజాత , నాయకులు శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, గంగిరెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, మహేశ్వర్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, కందుకూరి మహేష్, వల్లెపు రమేష్, మేకల హరీష్, నల్లపురెడ్డి పల్లె టిడిపి నాయకులు , అధికారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం కోదండ రాములోరి కళ్యాణం

ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఏకశిలా నగరం శ్రీ ఒంటిమిట్ట కోదండ రామాలయంలో వేదపండితుల మంత్లోచరణలు మంగళ వాయిద్యాల నడుమ బుధవారం నాడు పౌర్ణమి సందర్భంగా సీతారాముల కళ్యాణం కమనీయంగా జరిగింది ఆలయ టీటీడీ అధికారులు ఆలయ పర్యవేక్షణలో ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యాణం మహోత్సవం సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించి పుష్ప మాలికలు బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు ప్రధాన అర్చకులు విన రాఘవాచార్యులు తొలుత భగవత్ అనుజ్ఞ విశ్వ సేన ఆరాధన వాసుదేవ పుణ్యాహవాచనం రక్షాబంధనం యజ్ఞోపవీత ధారణ మధుపర్కం వస్త్ర సమర్పణ కన్యాదానం జీలకర్ర బెల్లం మాంగల్య ధారణ పూజలను శాస్త్రవేత్తంగా నిర్వహించారు పౌర్ణమి వేల జరిగే ఈ సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులను తరలివచ్చారు నాయనా ఆనందకరంగా జరిగిన మహోత్సవాన్ని చూసి ఆధ్యాత్మిక అనుభూతి పొందారు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో వైభవంగా కళ్యాణోత్సవం జరిగింది భక్తులకు సీతమ్మ అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మనోజ్, శ్రావణ్, టిటిడి అధికారులు పాల్గొన్నారు.



## జేఈఈ మెయిన్స్ లో టాపర్ గా నిలిచిన హర్షద్ అలీ

### శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల జేఈఈ మెయిన్స్ విజయకేతనం

ప్రజాభూమి పులివెందుల టౌన్



మంగళవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ఫస్ట్ సెషన్ ఫలితాలలో శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజ్ విజయదుందిబి మోగించింది అని కరస్పాండెంట్ ఏ నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో మరి ఏ కాలేజీ సాధించలేని ఫలితాలను సాధించటం లో అగ్రగామిగా శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల నిలిచిందని గర్వంగా చెబుతున్నాము అన్నారు.

శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజీ జేఈఈ మెయిన్స్ నందు ఎస్. హర్షద్ అలీ (హాల్ టికెట్ నంబర్ 25 0310675646)కి 90. 38 పర్సంటైల్ తో పులివెందులలో టౌన్ టాపర్ నిలిచినందుకు కళాశాల ప్రిన్సిపల్ గంగిరెడ్డి , లక్ష్మీనారాయణ , మహేంద్ర అధ్యాపక బృందం అభినందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలను ఐఐటి, జేఈఈ మెయిన్స్ నీట్ లలో సాధించడానికి విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించడానికి 2025 -2026 విద్యాసంవత్సరం నుండి నూతన విద్యా విధానంలో భాగంగా బాలబాలికలకు వేరు వేరు కాంపస్, హాస్టల్ వసతితో , ఆకాశ్ విద్యాసంస్థల వారి అనుసంధానంతో కోచింగ్ ఇప్పించి మంచి రిజల్ట్ తెప్పించుటకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## కన్నుల పండువగా వెంకటరమణ స్వామి బ్రహ్మ రథోత్సవం
### -గోవింద నామస్మరణతో పులకరించిన భక్తులు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పేట వెంకటరమణ స్వామి బుధవారం అశేష భక్తజన సందోహం నడుమ ఘనంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బ్రహ్మరథోత్సవాన్ని నిర్వహించారు. తెల్లవారుజాము నుండి దేవాలయంలో సుప్రభాత సేవలో పూజాది కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రాకారోత్సవం, సుప్రభాత సేవ నిర్వహించారు. ఆలయంలో వెలసిన మూలవిరాట్ వెంకటరమణ స్వామి స్వర్ణకవచంతోపాటు వివిధ రకాల పుష్పాలు, అలంకరణ సామాగ్రి సర్వాంగ సుందరంగా అలంకరించారు. అదే విధంగా శ్రీదేవి, భూదేవి సమేత వెంకటరమణ స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. రథ సంప్రోక్షణ, రథాంగ పూజలు నిర్వహించారు. రథాన్ని వివిధ రకాల అలంకరణ సామాగ్రితో అలంకరించి హెూమాలు చేశారు. మధ్యాహ్నం ఉత్సవ విగ్రహాలను గోవింద నామస్మరణతో మోసుకొచ్చి రథంపై కూర్చోబెట్టారు. మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణ గోవిందా గోవిందా అంటూ భక్తులు రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డిలతో పాటు ఆయా పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు రథంపైకి మిరియాలు,ధవనం,అరటి వేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, దాతల సహకారంతో భక్తాదులకు పానకం, పెసర బ్యాళ్లు, మజ్జిగ, అన్నదాన కార్యక్రమం నిర్వహించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

## మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా కోటా రాజేశ్వరి ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాభూమి బ్యూరో, అనంతపురం

మత్స్యకారుల (బెస్త, గంగపుత్రులు) హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కోటా రాజేశ్వరినిని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక బాపట్లలో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో నిర్వహించబడింది. అనంతపురం జిల్లాకు చెందిన కోటా రాజేశ్వరి సమర్ధ నాయకత్వాన్ని గుర్తించిన రాష్ట్ర కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమెను రాష్ట్ర అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. మత్స్యకారుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన మహిళా నేత అని పలువురు పేర్కొన్నారు. సమాజ సేవలో అనేక కార్యక్రమాలు నిర్వహించి, మత్స్యకార కుటుంబాల అభివృద్ధికి చేయూతనిచ్చారన్నారు. మత్స్యకార సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలు అమలు కావడానికి కీలకంగా పనిచేశారు. మహిళా మత్స్యకారుల ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు విశేష సేవలు అందించారు. ఈ సందర్భంగా శరవాణి ద్వారా కోటా రాజేశ్వరి మాట్లాడుతూ, మత్స్యకారుల సంక్షేమం కోసం పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలుకు సంబంధించిన సమస్యలను పూర్తి స్థాయిలో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా మత్స్యకార సంఘ సభ్యులు, నాయకులు, సంఘ సేవకులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన చైర్మన్ రమానందన్.

ప్రజా భూమి, లేపాక్షి:



లేపాక్షి వీరభద్రాలయంలో ఈనెల 25 నుండి మార్చి ఒకటవ తేదీ వరకు శివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు .శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వీరభద్రాలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం పరమానందన్ బుధవారం పరిశీలించారు. శివపార్వతుల రథాన్ని పరిశీలించి మరమ్మత్తులు ఏవైనా ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ఏడాది గతంలో కంటే మరింత వైభవంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించాలన్న తలంపుతో చైర్మన్ ముందస్తు జాగ్రత్తలను చేపట్టారు. ఉత్సవాల్లో ఎలాంటి చిన్న పొరపాటు కూడా దొరలకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఆలయాన్ని కూడా శుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య.

ప్రజాభూమి ,లేపాక్షి:



మండల పరిధిలోని కొండూరు ఎస్సీ కాలనీకి చెందిన మూర్తి అనే వ్యక్తి ఆర్థిక సమస్యలతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు కానిస్టేబుల్ గంగాధర్ తెలిపారు. మూర్తి ఓ ప్రైవేటు వాహనానికి డ్రైవర్ గా వెళ్తుండేవాడు అన్నారు. అయితే కొద్ది రోజులుగా ఆ పని కూడా మానివేయడంతో ఆర్థికంగా పలు ఇబ్బందులు ఎదుర్కొన్నాడన్నారు. చివరకు మహిళా సంఘాలకు కూడా డబ్బులు చెల్లించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. దీనికి తోడు తన ద్విచక్ర వాహనాన్ని ఫైనాన్స్ కంపెనీ వారు తీసుకువెళ్లారన్నారు. దీంతో జీవితం పై విరక్తి చెంది ఎస్సీ కాలనీ సమీపంలోని చింత తోపులో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. విషయం గమనించిన చుట్టుపక్కల వారు మూర్తి మృతదేహాన్ని క్రిందకు దించి పోలీసులకు సమాచారం అందించారన్నారు. సంఘటనా స్థలాన్ని కానిస్టేబుల్ గంగాధర్ పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకొని వృద్ధుడు మృతి

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షికి సమీపంలో మహబూబ్ బాషా 70 అనేవృద్ధుడు ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకుని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మహబూబ్ బాషా తన పొలం దగ్గరకు వెళ్లడం జరిగింది అన్నారు. ఆ సమయంలో పక్కనే ఉన్న గడ్డివాముకు నిప్పంటుందన్నారు. అగ్గి తమ పొలంలో కి ఎక్కడ వస్తుందోనని మంటలను ఆర్పేందుకు మహబూబ్ బాషా ప్రయత్నించి ఉండవచ్చు అన్నారు. ఆ సమయంలో మహబూబ్ బాషా ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకుని అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అతని కుమారుడు ముసవీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వేసవిలో తాగునీటి ఇబ్బందులు రానివ్వం- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**- పీఏబీఆర్ జలాశయం, ముద్దలాపురం వాటర్ ప్లాంట్ ను పరిశీలించిన ఎమ్మెల్యే**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



రానున్న వేసవిలో అనంతపురం నగరానికి తాగునీటి సమస్య రానివ్వబోమని, ఇందుకోసం ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ తెలిపారు. గత ప్రభుత్వంలో వేసవి వచ్చిందంటే తాగునీటి సమస్య కనిపించేదని, కానీ ఈసారి అలాంటి పరిస్థితి ఉండదని అనంతపురం పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని పీఏబిఆర్ జలాశయంతో పాటు ముద్దలాపురం పంపు హౌస్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు రాధాకృష్ణ, నరసింహాలతో కలిసి క్షేత్రస్థాయిలో ఉన్న లోటుపాట్ల గురించి ఆరా తీశారు. పిఏబిఆర్ జలాశయంలో నీరు ఎంత మేర ఉంది? ముద్దలాపురం వాటర్ ప్లాంట్ లో ఏమైనా సమస్యలు ఉన్నాయా? అన్న అంశాల గురించి తెలుసుకున్నారు. పైప్ లైన్, వాల్స్, మోటార్ల పనితీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వంలో.. సరైన నిర్వహణ లేక మోటార్ల మరమ్మతులు ఉండేవని, అందుకే తాము ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నగరానికి ప్రస్తుతం ఉన్న 61 ఎం.ఎల్.డి. ప్లాంట్ తో పాటు అదనంగా మరో 16ఎం.ఎల్.డి. వాటర్ ప్లాంట్ అందుబాటులోకి వచ్చిందని, ఇకనుంచి నగరంలో రెండు రోజులకు ఒకసారి వచ్చే కాలనీల్లో కూడా ప్రతిరోజు నీరు సరఫరా అవుతుందన్నారు. ప్రస్తుతం రెండు మోటార్లు నిరంతరాయంగా పని చేస్తున్నాయని, అవి ఎలాంటి సమయంలో అయినా మరమ్మతులకు గురైతే, అదనంగా మరో రెండు మోటార్లు ఉన్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. అంతేకాకుండా 770 హెచ్.పీ. మోటర్ కూడా అందుబాటులో ఉందన్నారు. ప్రస్తుతం పీఏబీఆర్ లో 3.5 టిఎంసిల నీరు ఉందని.. నగరానికి 1 టిఎంసి నీరు సరిపోతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనంతపురం జిల్లాపై ప్రత్యేక అభిమానం ఉందని సాగు, తాగునీటి సమస్య ఎక్కడా లేకుండా ఆయన చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలాంజినేయులు, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, పావురాల శేఖర్, టీడీపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నాగభూషణం, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర నాయకుడు చేపల హరి, మహిళా నాయకురాలు చరిత, టిడిపి నాయకులు భక్తవత్సలం నాయుడు, దాడి మల్లికార్జున, మణికంఠ బాబు, శ్రీనివాస్ చౌదరి, వేలూరు మారుతి నాయుడు, జయరాం నాయక్, ఉప్పర ఆది, పలువురు టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

## గ్రామ కంఠం భూమిని అక్రమంగా ఆన్లైన్ చేయించుకున్న వైకాపా నేతలు

**-న్యాయబద్ధంగా పోరాడుతున్న పుల్లలరేవు తెదేపా నాయకులు**

**- అక్రమంగా కేసులు పెడుతున్న వైకాపా నాయకులు**

ప్రజాభూమి, రాప్తాడు :



మండల పరిధిలోని పుల్లలరేవు గ్రామంలో గ్రామకంఠం భూమిని గాజుబండ అని పిలవబడే భూమిని గ్రామానికి చెందిన వైకాపా నేతలు ఓబులేసు, వసంత అక్రమంగా వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని ఆన్లైన్ చేయించుకుని ఆక్రమించారని ఈ భూమి పూర్తిగా గ్రామానికి సంబంధించినదని గ్రామ అవసరాలకు ఉపయోగపడాలి కానీ కొంత మంది స్వార్థపరులు ఈ భూమిని కాచేయాలను చూస్తున్నారని అన్నారు బుధవారం గ్రామానికి చెందిన తెదేపా నాయకులు సాయినాథ్ , గోపాల్, అక్కులప్ప ,ప్రసాద్ గ్రామ ప్రజలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొందిరెడ్డిపల్లి గ్రామ పొలంలో గ్రామానికి సంబంధించిన 103 సర్వే నెంబర్లు 14 ఎకరాల గ్రామకంఠం భూమి ఉన్నదని ఈ భూమి పూర్తిగా గ్రామ అవసరాలకు ఉపయోగించుకునేదని ఈ భూములు అందరూ గాజుబండ అని పిలిచేవారని 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామానికి చెందిన వైకాపా నాయకులు ఓబులేసు, వసంత ఇద్దరు 7.5 ఎకరాలు భూమిని ఆన్లైన్ చేయించుకుని అందులో నేరేడు చెట్లు పెంపకం చేపట్టారు అప్పటి అధికారులకు నాయకులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపన పోలేదని తెదేపా ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత అయినా గ్రామ కంఠం రక్షించుకోవాలని పోరాడుతున్నామని తెలిపారు ఈ విషయంపై అధికారులకు వినతి పత్రాలు అందజేశాము ఈ తరుణంలో నేరేడు చెట్లు సాగు చేస్తున్న వారే మొక్కలను నరుక్కుని , డ్రిప్పు వైర్లు తగలబెట్టుకొని పులలరేవు గ్రామ తెదేపా నాయకులు ప్రజలపైనే అక్రమ కేసులు బనాయిస్తున్నారని అధికారులు ఈ విషయంపై గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు అన్యక్రాంతం మన భూమిని రక్షించి గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలకు స్థలాలు ఇచ్చి గ్రామ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు ,బండమీద పల్లి వెంకటరాముడు, కాకర్ల రవి ,చెన్నారెడ్డి ,గురు ప్రసాద్ , స్వర్ణక్క తదితర తెదేపా నాయకులు పుల్లలరేవు గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

## 10ఎకరాలు ఉన్న రైతుకు కూడా డ్రిప్పు, స్ప్రింక్లర్లు వచ్చేలా చూస్తాం

**-రాప్తాడు నియోజకవర్గ రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత హామీ**

**-పరిటాల కుటుంబం గురించి మరోసారి మాట్లాడితే ఊరుకునేది లేదు**

**-ప్రకాష్ రెడ్డి ట్రాప్ లో వైసీపీ శ్రేణులు పడవద్దన్న పరిటాల సునీత**

ప్రజాభూమి ,రాప్తాడు:




అనంతపురం జిల్లా వంటి కరవు ప్రాంతంలో రైతులకు డ్రిప్పు స్ప్రింక్లర్లు ఎంతో అవసరమని.. అందుకే 10 ఎకరాలు ఉన్న రైతుకు కూడా వీటిని సబ్సిడీపై అందించేలా చూస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల రైతులకు సబ్సిడీపై మంజూరైన డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేశారు. మూడు మండలాలకు చెందిన 840 మంది రైతులకు ఇవి మంజూరు కాగా.. బుధవారం రోజు 214 మంది రైతులకు వీటిని అందజేశారు. వీటి విలువ రెండు కోట్ల 60 లక్షలు ఉంటుందని అధికారులు తెలియజేశారు. ఇందులో అనంతపురము రూరల్ మండలంలో 195 మందికి,ఆత్మకూరు మండలంలో 314 మందికి, రాప్తాడు మండలంలో 331 మంది రైతులకు వీటిని మంజూరు చేశారు. రాప్తాడు మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, అధికారులు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు. మరోవైపు ఈ మూడు మండలాలకు చెందిన రైతులకు పెరటి కోళ్ల పెంపకం యూనిట్లను కూడా మంజూరు చేశారు.అనంతపురం రూరల్ మండలంలో 54మందికి, ఆత్మకూరు మండలంలో 55 మందికి, రాప్తాడు మండలంలో 20మందికి చొప్పున మొత్తం 129మందికి మంజూరు చేశారు. వీటిని అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో నీటి వనరులు చాలా తక్కువగా ఉన్న నేపథ్యంలో గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డ్రిప్పు, స్ప్రింక్లర్లను అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. . తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్సిడీతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందిస్తోందన్నారు. అయితే ఐదు ఎకరాల వరకు ఉన్న రైతులకు 90 శాతం సబ్సిడీ ఉంటుందని 10 ఎకరాలు ఉన్న రైతుకు 70% సబ్సిడీ ఉందన్నారు. 10 ఎకరాలు ఉన్న రైతుకు కూడా పూర్తిస్థాయిలో సబ్సిడీ అందించాలని ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు.

**-వైసీపీ శ్రేణులు ప్రకాష్ రెడ్డి ట్రాప్ లో పడవద్దు**


అధికారంలో ఉండగా కనీసం గ్రామాలకు రోడ్లు కూడా వేయలేని ప్రకాష్ రెడ్డి... అధికారం పోయాక రాజకీయ కక్షలు సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న సమయంలో పోలీసులను అడ్డం పెట్టుకుని మహిళలని కూడా చూడకుండా అక్రమ కేసులు పెట్టించారని మండిపడ్డారు. ఇప్పుడుఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా పరిటాల కుటుంబాన్ని లాగుతున్నారని.. మరోసారి ఇలాంటివి జరిగితే ప్రకాష్ రెడ్డి పై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాల్సి ఉంటుందని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడి నాగేశ్వరరావు , హెచ్ ఓ రత్నకుమార్ సర్పంచ్ సాకే తిరుపాల్ ,మండల కన్వీనర్ పంపు కొండప్ప ,ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, ఎంపీడీవో విజయలక్ష్మి, తాసిల్దార్ విజయకుమారి , సర్పంచులు సీనయ్య ,ఉచ్చినప్ప ,నరేష్ ,ఎంపీటీసీ రవి, జాఫర్ ,మాజీ ఎంపీటీసీ సాయినాథ్ , జయప్ప , ప్రతాప్ , నల్లని ప్రసాద్ , గోనిపట్ల శ్రీనివాసులు, ఇంద్రకొండప్ప , జయరాముడు ,జూటూరు రామకృష్ణ మాజీ కన్వీనర్ గుజ్జల నారాయణస్వామి , స్వర్ణక్క రామినేపల్లి రాము , తలారి శివ, దండు నరేంద్ర , మధు ,వెంకీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు .

## హర హర మహాదేవ శంభో శంకర

**-శివనామ స్మరణంతో ఘనంగా శివ స్వాముల గ్రామోత్సవం**

ప్రజాభూమి ,రాప్తాడు

హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివ నామస్మరణంతో రాప్తాడు పురవీధులు మారుమ్రోగాయి . బుధవారం మాఘ పౌర్ణమి సందర్భంగా శివ మాలదారులు గ్రామంలో శివ స్వాముల గ్రామోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ముందుగా స్థానిక నీలకంటేశ్వర స్వామి దేవాలయం దగ్గర నుండి శివుడి చిత్రపటాలను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక వాహనంలో గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు ఈ సందర్భంగా మహిళలు యువతులు పెద్ద ఎత్తున జ్యోతులతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గురవ శివయ్య , నాగేంద్ర ,తలారి శివ పాల్గొన్నారు .



## సప్తగిరి కళాశాలలో ప్రాంగణ నియామకాలు
### –ఉద్యోగాలకు ఎంపికైన 11మంది



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని సప్తగిరి కళాశాలలో ఎంబీఏ, ఎంసిఎ విభాగాల ఆధ్వర్యంలో బుధవారం ప్రాంగణ నియామకాలు జరిగాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరెడ్డి, రీమిక్స్ కంపెనీ నిర్వాహకులు అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు 127 మంది అభ్యర్థులు హాజరయ్యారు. హాజరైన అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహించిన అనంతరం మౌఖిక పరీక్ష నిర్వహించారు. 11 మంది అభ్యర్థులను సంబంధిత కంపెనీ ప్రతినిధులు ఉద్యోగాల కోసం ఎంపిక చేశారు. ఎంపికైన అభ్యర్థులు బెంగళూరు కేంద్రంగా ఏడాదికి రూ.3.60 లక్షల వేతనంతో ఉద్యోగం చేయాల్సి ఉంటుందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్, ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరెడ్డి, ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్, ప్లేస్మెంట్ ఆఫీసర్ బాబా ఫక్రుద్దీన్, పరిపాలనాధికారి గంగిరెడ్డి తదితరులు అభినందించారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677